

19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

సోమవారం 09-03-2026 పేజీలు: 19


## అప్పన్న సన్నిధిలో ప్రధాన కార్యదర్శి విజయానంద్

- భక్తి శ్రద్ధలతో స్వామివారి దర్శనం
- సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికిన ఆలయ అధికారులు





2వ పేజీలో

## మహిళా ఐక్యతకు ప్రతీకగా పింక్ సఖి శారీ వాక్..







● బెలూన్లు వదిలి శారీ వాక్ ప్రారంభించిన సినీనటి గౌతమి ● పింక్ సఖి కార్యక్రమంలో భారీగా మహిళల హాజరు ● ఆర్కే బీచ్ లో గులాబీ శారీల సందడి

2వ పేజీలో

## కేజీహెచ్ లో మరో ఘోరం..!!



2 లో

## రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకున్న అధికారులు

3వ పేజీలో



- 103 టన్నుల బియ్యం స్వాధీనం
- అక్రమ బియ్యం అంచనా విలువ 27లక్షలు
- పద్మనాభం, అరిపాక మిల్లుల పై నిఘా

## అర్ధరాత్రి పశువుల అక్రమ రవాణా..!!

3వ పేజీలో




- విశాఖ లో బరితెగిస్తున్న గో మాఫియాలు
- మొన్న ఆనందపురం ఘటన మరవకముందే.. తాజాగా వన్ టౌన్ లో గట్టు రట్టు
- పోలీసులకు పట్టుబడిన వాహనం
- వాహన డ్రైవర్ పై కేసు నమోదు

## ఆర్కే బీచ్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు..

2వ పేజీలో



- 4మహిళా పోలీసులకు, విద్యార్థినులకు సీపీ చేతుల మీదుగా బహుమతులు

# కేజీహెచ్ లో మరో ఘోరం..!!

**(క్రైం బ్యూరో : మేజర్‌న్యూస్)**

కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించడంలో వైద్య సిబ్బంది విఫలమవుతున్నారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. దీంతో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే ప్రజలు భయపడిపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలలో సుమారుగా అదే పరిస్థితి ఉంది. ఇక విశాఖ కే జి హెచ్ విషయానికి వస్తే ఇక్కడ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. వైద్య సిబ్బంది మాత్రమే కాదు సిబ్బంది అలాగే వార్డు బాయ్ లు సైతం ప్రజలకు సమస్యలు కలిగిస్తున్నారు. కేజీహెచ్ కి వెళ్తే, అక్కడ పనిచేసే సిబ్బంది రోగులనుంచి అడ్డగోలుగా దోచుకుంటున్నారు. కే జి హెచ్ సూపరింటెండెంట్ కు, జిల్లా కలెక్టర్ కు ఎన్నిసార్లు ఫిర్యాదులు ఇచ్చిన సరే సరైన చర్యలు తీసుకోకుండా సిబ్బంది పట్ల మెతకవైఖరి ప్రదర్శిస్తూ ఉండటం వల్ల అక్కడ పనిచేసే వాళ్లు తమ చేతి వాటం ఆపకుండా మరింత రెచ్చిపోతున్నారు. ఇటీవల అక్కడ ఒక మృత శిశువు గోనె సంచిలో కనిపించి కలకలం రేపింది. దీనిపై వన్ టౌన్ పోలీసులు కూడా కేసు నమోదు చేశారు.విచారణ కూడా చేపట్టారు. కానీ ఇప్పటికి కూడా ఈ కేసు పై ఎటువంటి పురోగతి కనిపించలేదు.అలాగే కేజీహెచ్ యాజమాన్యం కూడా సరిగా స్పందించలేదు. ఇప్పుడు అదే కేజీహెచ్ లో వైద్యం కోసం వచ్చిన బాలుడు చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. నాలుగు రోజుల క్రితం ఆ బాలుడు ఆడుకుంటుండగా గోతిలో పడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు ఆ బాలుడిని కేజీహెచ్ కి తరలించారు. అతని కాలు విరగడంతో తక్షణమే సర్జరీ చేయాలని వైద్యులు చెప్పడంతో అందుకు కుటుంబ సభ్యులకు కూడా అంగీకరించారు. వైద్య సిబ్బంది సర్జరీ చేశారు. కానీ సర్జరీ తర్వాత ఆ బాలుడు తలనొప్పి వస్తుందంటూ తల్లిదండ్రులకు చెప్పాడు. ఆ కొద్దిసేపటికి ఆ బాలుడు కోమాలోకి వెళ్ళిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. తమ బాబుకి ఏమైందంటూ వైద్యులను నిలదీశారు. అయితే సర్జరీ చేసే సమయంలో ఎక్కువ మోతాదులో మత్తుమందు ఇవ్వడం వల్ల అది వికటించి ఆ బాలుడు కోమాలోకి వెళ్లినట్లు ప్రచారం జరుగుతుంది. వైద్య సిబ్బంది పై వస్తున్న ఆరోపణలు నేపథ్యంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ సరిగా స్పందించలేదు. బాలుడి కుటుంబ సభ్యులకు సరైన సమాధానం చెప్పలేదు. కోమాలో ఉన్న ఆ బాలుడు ఆదివారం ఉదయం కేజీహెచ్ లో మృతి చెందడం జరిగింది. దీంతో కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. కేజీహెచ్ తీసుకువచ్చి తమ కుమారుడు ప్రాణాలను తీసుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమయానికి సర్జరీ చేసినప్పటికీ సర్జరీకి ముందు ఆ బాలుడికి ఎక్కువ మొత్తంలో మత్తుమందు ఇవ్వడం వికటించి ఆ బాలుడు ప్రాణాపాయ స్థితికి విల్లాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. గత నాలుగు రోజులుగా కేజీహెచ్ లో బాలుడు వైజాగ్ చికిత్సకు సంబంధించి మీడియాలోనూ అలాగే సోషల్ మీడియాలోనూ విస్తృతంగా ప్రచారం జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పై ఆరా తీయకపోగా కనీసం పరామర్శించడానికి కూడా రాలేదని కుటుంబ సభ్యులు వాపోయారు. కే జి హెచ్ కి వస్తే ప్రాణాలతో ఎవరు కూడా తిరిగి ఇంటికి వెళ్ళరని ఇక్కడ వైద్య సిబ్బంది నిరూపించారని కుటుంబ సభ్యులు మండి పడుతున్నారు.

### - బాలుడి కుటుంబానికి న్యాయం చేయాలి..

బాలుడి కుటుంబానికి న్యాయం చేయాలని పలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. వైద్య సిబ్బంది బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలు తీస్తూ ఉండటం సరికాదు అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా గతంలో ఎన్నో సంఘటనలు జరిగాయని అయినప్పటికీ ఇక్కడ సిబ్బంది తీరులో మార్పు రాలేదని మండిపడ్డారు. ఉత్తరాంధ్ర ఆరోగ్యప్రదాయని ఆయన కేజీహెచ్ దూర ప్రాంతాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా రోగులకు వస్తూ ఉంటారని, ఆసుపత్రి పై నమ్మకం పెట్టుకుని వస్తున్న రోగులకు సరైన వైద్యం అందించకుండా వారి ప్రాణాలను రిస్క్ లో పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. వైద్యం పేరుతో ప్రజల ప్రాణాలను తీసే హక్కు ఎవరిచ్చారు అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యం అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### - రూ.20 లక్షల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలి..

బాలుడు కుటుంబానికి 20 లక్షల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ డిమాండ్ చేశారు. వైద్యం వికటించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆ బాలుడిని శనివారం నాడు చూడడానికి వెళ్లి అతని కుటుంబ సభ్యులను పరామర్శించానని అప్పటికే అతని పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. అయితే వైద్య సిబ్బంది వెంటనే స్పందించి మానవతా కోణంలో ఆపరేషన్ నిర్వహించారని, ఆపరేషన్ ముందు ఇచ్చిన మత్తుమందు వికటించడంతో ఆ బాలుడు పరిస్థితి విషయంగా మారిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారని పేర్కొన్నారు. కేజీహెచ్ లో ఇంత జరుగుతున్నప్పటికీ కూడా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి రాలేదని, ఆ బాలుడి వైద్యంపై ఆరా తీయలేదని, అతని కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు రాలేదని మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వ హయాంలో కేజీహెచ్ అభివృద్ధి జరిగిందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని విధాలుగా కృషి చేశామని చెప్పారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు దారుణంగా మారిందన్నారు. ముఖ్యంగా కేసిహెచ్ పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఆ బాలుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఆ బాలుడు కుటుంబానికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## మహిళా ఐక్యతకు ప్రతీకగా పింక్ సఖి శారీ వాక్

**ఆర్కే బీచ్, మార్చి 8, మేజర్‌న్యూస్:** విశాఖ ఆర్కే బీచ్ వద్ద ఆదివారం నిర్వహించిన "పింక్ సఖి శారీ వాక్" కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. మహిళల ఆరోగ్యం, ముఖ్యంగా క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా రోహిత్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీనటి గౌతమి ముఖ్య అతిథిగా హాజరై గాల్లోకి బెలూన్లు వదిలి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం శారీ వాక్ ప్రారంభమై, పాల్గొన్న మహిళలు ఉత్సాహంగా బీచ్ మార్గంలో నడుచుకుంటూ మహిళా శక్తిని ప్రతిబింబించారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులకు మద్దతుగా పలువురు మహిళలు స్వచ్ఛందంగా తమ శిరోజాలను దానం చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ చర్య ద్వారా క్యాన్సర్ బాధితులకు ధైర్యం, ఆత్మవిశ్వాసం కల్పించాలనే ఉద్దేశంతో శిరోజాల దానం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నగరానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మహిళల ఐక్యతను చాటారు. మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

## వేసవిలో పశుపక్ష్యాదులకు తాగునీటిని ఏర్పాటు చేద్దాం

**- ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద పశుపక్ష్యాదులకు నీరు అందుబాటులో ఉంచండి - చెత్త ను ఆదాయవంతంగా విభజిద్దాం - శివాజీ పార్క్ లో హ్యాపీ సండే, కార్యక్రమంలో కోరిన జివిఎంసి అదనపు కమిషనర్, పి.నల్లనయ్య**



**విశాఖపట్నం, మార్చి 8, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో పశు పక్ష్యాదులు ఎక్కువగా వేసవికి గురవుతాయని వాటికి దాహాన్ని తీర్చేందుకు మీ సమీప పార్కులలో, ప్రతి ఇంటి ఆవరణలో పశుపక్ష్యాదులకు నీటిని ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరుతూ జివిఎంసి అడిషనల్ కమిషనర్ పి.నల్లనయ్య పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన శివాజీ పాలెం లోని శివాజీ పార్క్ లో హ్యాపీ సండే, ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం లతో కలసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ నల్లనయ్య అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు హ్యాపీ సండే కార్యక్రమంలో భాగంగా అందరికీ అభినందనలను తెలిపారు. అనంతరం మాట్లాడుతూ పిచ్చుకల కోసం గ్రీన్ క్లైమేట్ టీమ్ ఎన్జీవో నేతృత్వంలో ధాన్యం కంకులు కుచ్చులు చెట్ల కు పురుకూసతో కట్టి వేలాడే తీయడం, నీటి పాత్రలు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. అలాగే వేసవిలో పశుపక్షాదులు దాహానికి గురవుతాయని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద పశుపక్ష్యాదులకు నీరు అందుబాటులో ఉంచాలి అని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద నుంచి వచ్చే చెత్త ను నాలుగు డస్ట్ బిన్నులలో విభజించి వెయ్యాలని కోరుతూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానంగా వంట ఇంటి నుంచి వచ్చే వ్యర్థాలు ఎరువుగా తయారు చేసి ఇంటి మేడ మీద కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు పండించడం ద్వారా అందరూ ఆరోగ్యవంతంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి జోనల్ కమిషనర్ శివప్రసాద్, సహాయక వైద్యాధికారి బి.ప్రసాద్ రావు, జీవీఎంసీ ఉద్యోగులు, సిబ్బంది, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, ఆర్ పి లు, ఏక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్స్ సంస్థ ప్రతినిధి ఒ కృష్ణ కుమారి, వనమాలి సిటిజి గ్రూపుల ప్రతినిధి అంబిక, డాక్టర్ అనుపమ, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్న సన్నిధిలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్

**- భక్తి శ్రద్ధలతో స్వామివారి దర్శనం - సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికిన ఆలయ అధికారులు - వేద పండితుల ఆశీర్వచనం పొందిన విజయానంద్ దంపతులు**



**సింహాచలం, మార్చి 8, మేజర్‌న్యూస్:** సింహాచలం అప్పన్న సన్నిధిలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్ దంపతులు ఆదివారం స్వామివారి దర్శనం చేసుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి క్షేత్రానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆలయ ఈవో జె. వెంకటరావు ఆదేశాల మేరకు ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ అధికారి సింగం రాధ, సహాయ కార్యనిర్వాహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, ప్రోటోకాల్ పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు, బి. సత్య శ్రీనివాస్, పి.ఆర్.ఓ నాయుడు తదితరులు ఆయనను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ధ్వజస్తంభం వద్ద నాదస్వర వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అధికారులకు సంప్రదాయ స్వాగతం లభించింది. ముందుగా విజయానంద్ దంపతులు ఆలయ ప్రాంగణంలోని మహిమాన్వితమైన కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని భక్తి శ్రద్ధలతో నమస్కరించారు. అనంతరం గర్భాలయంలో వేంచేసి ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారి దివ్య మంగళ స్వరూపాన్ని వారికి దర్శింపజేశారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు వారికి వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా సహాయ కార్యనిర్వాహణాధికారి కె. తిరుమలేశ్వరరావు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, ప్రసాదాలను అందజేశారు.

సూర్య



# ఆర్కే బీచ్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు..

**- బెలూన్లు ఎగురవేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీపీ - మహిళా పోలీసుల సేవలను ప్రశంసించిన సీపీ శంఖబత్ర బాగ్చి - 4మహిళా పోలీసులకు, విద్యార్థినులకు సీపీ చేతుల మీదుగా బహుమతులు - మహిళల భద్రతకు పోలీసుల నిరంతర నిఘా**







**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ఆర్కే బీచ్ వద్ద విశాఖ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర పోలీసు కమిషనర్ శంఖబత్ర బాగ్చి ముఖ్య అతిథిగా హాజరై మహిళా పోలీసు సిబ్బంది, విద్యార్థినులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. పోటీల్లో విజేతలైన విద్యార్థినులకు, పోలీసు శాఖకు చెందిన మహిళలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఆర్కే బీచ్ సమీపంలోని కాళీమాత ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహిళా అధికారులతో కలిసి బెలూన్లను గాలిలోకి ఎగురవేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ శంఖబత్ర బాగ్చి మాట్లాడుతూ మహిళలు సమాజంలో కుమార్తెగా, సోదరిగా, భార్యగా, తల్లిగా అనేక పాత్రలు పోషిస్తూ కుటుంబం మరియు వృత్తి రంగాల్లో సమర్థవంతంగా రాణిస్తున్నారని తెలిపారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబాన్ని సమతుల్యం చేస్తూ మహిళలు చూపుతున్న కృషి ఎంతో ప్రశంసనీయం అన్నారు. మహిళలు గౌరవించబడే సమాజంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంటూ, “యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః” అనే భారతీయ సంప్రదాయాన్ని గుర్తు చేశారు. మహిళల భద్రతకు విశాఖ నగరం దేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో కూడా సురక్షిత నగరంగా గుర్తింపు పొందడం గర్వకారణమని తెలిపారు.మహిళల రక్షణ కోసం నగర పోలీసు వ్యవస్థ అహర్నిశలు పనిచేస్తోందని పేర్కొన్న సీపీ, ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ వేదికల్లో మహిళల భద్రతకు ప్రత్యేక నిఘా ఉంచుతున్నామని తెలిపారు. నగరంలో నివసిస్తున్న లేదా పర్యటిస్తున్న మహిళలకు ఎటువంటి ఇబ్బంది ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. అత్యవసర సహాయం కోసం 112 నంబర్‌కు లేదా తన వ్యక్తిగత సంప్రదింపు నంబర్ 7995095799కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు ఉన్నతాధికారులు, మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్ధరాత్రి పశువుల అక్రమ రవాణా..!!

**- విశాఖ లో బరితెగిస్తున్న గో మాఫియాలు - మొన్న ఆనందపురం ఘటన మరవకముందే.. తాజాగా వన్ టౌన్ లో గట్టు రట్టు - పోలీసులకు పట్టుబడిన వాహనం - వాహన డ్రైవర్ పై కేసు నమోదు - పశువుల స్వాధీనం - లోతుగా విచారణ చేపట్టిన వన్ టౌన్ పోలీసులు**

**(క్రైం బ్యూరో : మేజర్‌న్యూస్)**

నరసన్నపేట నుంచి విశాఖ కు అక్రమంగా తరలిస్తున్న పశువులను గుర్తించి ఆ వాహనాన్ని పట్టుకున్నారు విశాఖ వన్ టౌన్ పోలీసులు. సుమారు 13 పశువులు బొలెరో వాహనం ద్వారా విశాఖ వన్ టౌన్ పరిధిలో ఉన్న చెంగల్ రావు పేటకు తరలించే క్రమంలో ఆ వాహనం పోలీసులకు ష్టుబడింది. శనివారం అర్ధరాత్రి వన్ టౌన్ క్రైమ్ ఎస్సై పిడిబి శంకర్ నైట్ రౌండ్ లో భాగంగా రక్షక్ వాహనంలో రెల్లి వీధి నుంచి ఏవీఎన్ కాలేజీ డౌన్ వైపు వెళ్తున్న సమయంలో అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఎవిఎన్ కాలేజీ వైపుగా చెంగల రావు పేట నుంచి మసీదుకు వెళ్తున్న తెలుపు రంగు బొలెరో వాహనంలో ఆవులు ఉండటం గమనించి తనిఖీ చేయగా 12 మగ ఆవు దూడలు, ఒక పెద్ద ఆడ ఆవును గుర్తించారు. నరసన్నపేట సెంటర్ నుంచి వీటిని తీసుకువచ్చినట్లు బొలెరో వాహనం డ్రైవర్ దుబ్బా ఈశ్వర రావు తెలియచేశాడు. చెంగల రావు పేట లోని వీటిని ఎక్కువ ధరకు అమ్మి లాభం పొందాలనే ఉద్దేశంతో ఇక్కడకు తీసుకొచ్చినట్లు ఆ డ్రైవర్ తెలియజేశాడు. పశువులను రవాణా చేసేందుకు తగిన సర్టిఫికెట్ లేని డ్రైవర్ పై కేసు నమోదు చేసి వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగినట్లు తెలుస్తోంది.

**- కబేలా తరలించే క్రమంలో పట్టుబడిన వాహనం..?**

అయితే ఆ పశువులను అక్కడ ఉన్న కబేలాకు తరలించే క్రమంలో ఆ వాహనం పోలీసులకు పట్టుబడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి కొన్నాళ్లుగా ఇక్కడికి పశువులను తీసుకొస్తున్నారని చెబుతున్నారు. ఈ క్రమంలోనే నరసన్నపేట నుంచి 13 ఆవులను అక్రమంగా తీసుకువచ్చి ఉండవచ్చని పేర్కొంటున్నారు. అయితే పోలీసులు అదే సమయంలో నైట్ రౌండ్ లో ఉండటం వలన ఆ వాహనాన్ని తనిఖీ చేసి వివరాలు తెలుసుకొని ఆవు దూడలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పూర్తిస్థాయిలో పోలీసులు ఈ ఘటనపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. పశువులు తరలించేందుకు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా వాటిని తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకున్న అధికారులు

పెదగంట్యాడ మార్చి 8 మేజర్ న్యూస్ : పెదగంట్యాడ మండలం గాజువాక సర్కిల్ పరిధిలోని చెక్‌పోస్ట్ వద్ద పౌర సరఫరా శాఖ అధికారులు భారీగా అనుమానాస్పద పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. మార్చి 7న సివిల్ సప్లైస్ చెక్‌పోస్ట్ సిబ్బంది రెగ్యులర్ తనిఖీల్లో భాగంగా లారీలను తనిఖీ చేయగా మూడు లారీలలో పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. ఏపీ 39 డబ్లయుసి 6657, ఏపీ 39 వీఎఫ్ 3466, ఏపీ 05 టీజీ 4466 నంబర్ల లారీలలో సుమారు 103 టన్నుల పీడీఎస్ బియ్యం (అంచనా విలువ రూ.27 లక్షలు) అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. వెంటనే సహాయ సరఫరా అధికారి, సర్కిల్–3 గాజువాక తమ బృందంతో కలిసి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని భద్రత నిమిత్తం వీపీఎల్ సిఎఫ్ఎస్ గోదాముకు రసీదు పూర్వకంగా అప్పగించారు లారీ యజమానులపై 6ఏ సెక్షన్ కింద కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. అనుమానిత బియ్యం నమూనాలను తదుపరి పరిశీలన కోసం ల్యాబ్‌కు పంపించనున్నట్లు జిల్లా పౌర సరఫరా అధికారి తెలిపారు.

# గాయిత్రి నగర్ లో ప్రపంచ మహిళల దినోత్సవం




మధురవాడ, మార్చ్ 08, మేజర్‌న్యూస్: గాయిత్రి నగర్ లో ప్రపంచ మహిళల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు మహిళా విభాగం సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆరోవార్డు టీడీపీ అధ్యక్షులు గరే గురునాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళా దినోత్సవం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగులకు 3000 రూపాయల పెన్షన్ ను 6000 రూపాయలు వితంతువులకు 3000 నుండి 4000,పెన్షన్ అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని అన్నారు. మహిళలు వికలాంగులను ఎప్పుడు కూడా గౌరవించే విధంగా చర్యలు చేపట్టారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు పెట్టేలా చర్యలు చేపట్టారు. దివ్యాంగులకు ఏ కష్టం వచ్చినా దాన్ని మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు దృష్టిలోకి తీసుకువెళ్ళి దాన్ని పరిష్కరించే విధంగా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోవార్డు బిసి సెల్ అధ్యక్షులు రెడ్డి సత్యనారాయణ వికలాంగ విభాగం సోలాపు మల్లేశ్వరి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గంటా జయ, జోన2 అధ్యక్షురాలు జోరిగుల నాగమణి, జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, అరుణ, వేణు, మహాలక్ష్మి, జయ భారతి, కళావతి, ఈ కార్యక్రమంలో పాల్గొని ఆరోవార్డు అధ్యక్షులు గరే గురునాథ్ కి పూల బొకే అందచేసి దుష్శాలువాతో సత్కరించారు.

# రాష్ట్ర స్థాయి విలువిద్య పోటీలకు గుడిలోవ విద్యార్థులు



**అనంతపురం, మార్చి 8, మేజర్‌న్యూస్:** ఉమ్మడి విశాఖ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీ సంస్కృతి గ్లోబల్ స్కూల్ పరవాడ లో నిర్వహించిన విశాఖ జిల్లాల ఆర్చరీ పోటీలో విజ్ఞాన విహార గుడిలోవ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచరు. 13 సంవత్సరాల బాలికల విభాగంలో కె.రిష్మా 15 సంవత్సరాల బాలికల విభాగంలో కె. నిత్య లక్ష్మి 15 సంవత్సరాల బాలురు విభాగంలో ఎల్.దుర్గా ప్రసాద్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. కాగా ఈనెల 11,12,13 తేదీల్లో కృష్ణాజిల్లా నూజివీడులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనిన్నారు. విద్యార్థులను పాఠశాల ప్రధాన అధ్యాపకులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది అభినందించారు.




## పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు



**గొలుగొండ, మార్చి 8, మేజర్‌న్యూస్:** మహిళా దినోత్సవం సందర్భంగా గొలుగొండ పోలీస్ స్టేషన్‌లో మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గొలుగొండ పోలీస్ స్టేషన్ ఎస్సై రామరావు మరియు సిబ్బంది మహిళా పోలీసుల సేవలను కొనియాడుతూ వారికి అభినందనలు తెలియజేశారు. పోలీస్ శాఖలో మహిళలు ఎంతో నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని ఈ సందర్భంగా ఎస్సై గారు పేర్కొన్నారు. మహిళా పోలీసు సిబ్బంది తమ కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూ, అదే సమయంలో ప్రజలకు సేవ చేయడంలో విశేషంగా కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా పోలీసు సిబ్బందికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. పోలీస్ శాఖలో మహిళల సేవలు ప్రశంసనీయం అని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ పోలీస్ స్టేషన్ మూర్తి, నాని, సాయి సిబ్బంది పాల్గొని మహిళా సిబ్బందికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ ఆధ్వర్యంలో హాస్టల్ లో అవగాహన

**- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆత్మ రక్షణ పై సూచనలు**



**నర్సీపట్నం, మార్చి 8, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నర్సీపట్నం లో బాలికల హాస్టల్ నందు నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులు లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ అవగాహనా కార్యక్రమం లో సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ మరియు ఆత్మ సంరక్షణ మరియు మన జీవితంలో కొన్నిసార్లు కోపం, బాధ, నిరాశ వస్తాయి. ఆ సమయంలో కొందరు క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకుంటారు. కానీ అలాంటి నిర్ణయాలు ఒక క్షణం తీసుకున్నప్పటికీ, వాటి ప్రభావం చాలా పెద్దది గా ఉంటుందని తెలిపారు. పరీక్షలు, చదువు, కుటుంబ సమస్యలు, స్నేహితులతో చిన్న గొడవలు ఇవన్నీ జీవితంలో సాధారణ విషయాలు. సమస్య వచ్చినప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, గురువులు లేదా మంచి స్నేహితులతో మాట్లాడాలి సమస్య పరిష్కరించుకోవాలని తెలిపారు. జీవితం చాలా విలువైనది. ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుంది. కాబట్టి క్షణికావేశంలో ఎలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోకుండా ధైర్యంగా ముందుకు సాగాలి. అని బాలికలందరికి అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులకు అండగా ఉంటానని సర్కిల్ ఇన్స్పెక్టర్ హామీ ఇచ్చారు.

## వైభవంగా శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ పునఃప్రతిష్ట

**: పాల్గొన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు దంపతులు**







**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 08, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి అనకాపల్లి నూకాంబిక అమ్మవారి నూతన ఆలయ పునఃప్రతిష్ట మరియు రాజగోపుర కలశ ప్రతిష్ట మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. స్థానిక గవరపాలెంలో వెలసిన అమ్మవారి ఈ ఆధ్యాత్మిక వేడుకలో రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు తన సతీమణి పద్మావతితో కలిసి పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న స్పీకర్ దంపతులకు స్థానిక శాసనసభ్యులు, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు మేళతాళాలు మరియు పూర్ణకుంభంతో సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం నూతన ప్రధాన ఆలయ మండపంలో నిర్వహించిన పసిడి కలశాల నీరాజనం మరియు కలశ ప్రతిష్టా కార్యక్రమాల్లో వారు శాస్త్రోక్తంగా పాలుపంచుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న స్పీకర్ దంపతులు పసుపు, కుంకుమ, పట్టువస్త్రాలు సమర్పించి విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎంపీ సీఎం రమేష్, జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి, ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ దంపతులు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర దంపతులు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను తదితరులు తమ సతీమణులతో కలిసి పాల్గొన్నారు. ఈ వేడుకల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తిపారవశ్యంతో పులకించింది. కోలాటాలు, శక్తి వేషధారణలు, భరతనాట్య ప్రదర్శనలు మరియు కేరళ డప్పు వాయిద్యాల హోరుతో ఆధ్యాత్మిక కోలాహలం నెలకొంది. భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో అనకాపల్లి పురవీధులు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి ఆశీస్సుల కోసం భక్తులు క్యూలైన్లలో వేచి ఉండి దర్శించుకున్నారు.

## అనకాపల్లిలో దారుణ ఘటన

**- అనుమానాస్పదంగా ఆరేళ్ల బాలుడు మృతి - బుల్లెట్ ఫైర్ తో ఆదారి కౌశిక్ మృతి - కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



**యలమంచిలి(అనకాపల్లి), మార్చి 8, మేజర్‌న్యూస్:** జిల్లాలోని దారుణ ఘటన ఆదివారం చోటుచేసుకుంది. యలమంచిలి మండలం ఏటికొప్పాక పోలవరం కాలువ సమీపంలోని కొండ దిగువన ఆరవ తరగతి చదువుతున్న ఆదారి కౌశిక్ (13) ఏళ్ల బాలుడు అనుమానాస్పద స్థితిలో రక్తపుమడుగులో పడి ఉన్న సమాచారంతో పోలీసులు స్థానికులు వచ్చి చూసేసరికి బాలుని మృతదేహం మాయమైంది. అనంతరం కొండ దిగువన బాలుడు మృతదేహాన్ని రక్తపుమడుగులు కడిగిన ఆనవాళ్లును, గంటన్నర పాటు మృతదేహం కోసం గాలింపు గాలించి అనంతరం కొండ దిగువన తుప్పల్లో బాలుడు మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఏటికొప్పాక హైస్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న మృతుడు స్నేహితులతో కలిసి సాయంత్రం ఆటవిడుపు కోసం వెళ్లినట్లు అక్కడ లభించిన నాటు తుపాకీ లేదా అటువంటి మరొకటి ఏదైనా ఫైర్ అవ్వడంతో తీవ్ర గాయాలైనట్లు సంఘటన స్థలానికి సమీపంలోని తుప్పల్లో మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు, అనంతరం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. యలమంచిలి రూరల్ సీఐ ధనుంజయరావు మాట్లాడుతూ బాలుడు తుని ప్రాంతానికి చెందినవాడు కాగా బాలుడు పెదనాన్న వద్ద ఉండి చదువుకుంటున్నట్లు గుర్తించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సభ్యత్వ నమోదుపై సాధకులతో కొణతాల సమావేశం

**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 8, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం సాధకులతో మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జనసేన పార్టీ సభ్యత్వ నమోదు రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా వీర మహిళలను సత్కరించి గౌరవించారు






## డాక్టర్ కృష్ణ చైతన్యను అభినందించిన రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం (మేజర్ న్యూస్) :** గ్యాస్ట్రో ఎంటరాలజీలో స్టేట్ టాపర్‌గా నిలిచి గోల్డ్ మెడల్ సాధించిన డాక్టర్ బొబ్బిలి కృష్ణ చైతన్యను రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జీర్ణకోశ వ్యాధుల చికిత్సకు సంబంధించిన ఉన్నత విద్యలో డాక్టర్ కృష్ణ చైతన్య అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని చెప్పారు. ఓ మారుమూల గ్రామానికి చెందిన డాక్టర్ కృష్ణ చైతన్య గ్యాస్ట్రో ఎంటరాలజీలో స్టేట్ టాపర్‌గా గోల్డ్ మెడల్ సాధించడం జిల్లాకే గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ మండల మాజీ అధ్యక్షుడు కొండపల్లి కొండలరావు, ప్రముఖ హోమియోపతి వైద్యుడు డాక్టర్ గాడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమెన్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం



**విజయనగరం (మేజర్ న్యూస్) :** ఆంధ్ర ప్రదేశ్ ఉమెన్ జర్నలిస్ట్ అసోసి యేషన్ (ఏపీ డబ్ల్యూజేఏ) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విజయనగరం ప్రెస్ క్లబ్ లో రక్తదానశిబిరం నిర్వహించారు. అలాగే వివిధ రంగాలలో నైపుణ్యం కలిగిన మహిళలను సత్కరించారు. ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ గోటేటి డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. రాజాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెన్నేటి స్వప్న హైందవి మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతిలో పురాణాలలో మహిళలకు ఎంతో విలువ ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ప్రముఖ జ్యోతిష్కురాలు రచయిత్రి జి.మహాలక్ష్మి మాట్లాడుతూ మనకు మనమే ఎదగాలనే తపన మహిళల్లో ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ప్రభుత్వ బాలికల కళాశాల ప్రధానోపాధ్యాయురాలు రమణమ్మ, సిహెచ్‌వి రత్నం, అడ్వకేట్ జి.శ్రావ్య, మహిళా జర్నలిస్టులు కస్రోతు దేవి, సీమ, సునీతారెడ్డి, రమ, శ్రీలత, మీనాక్షి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు



**విజయనగరం (మేజర్ న్యూస్) :** విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళా కండక్టర్లకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా కండక్టర్లకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వృత్తిరీత్యా మహిళలు ఆర్టీసీ సంస్థను ముందుకు తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని డిపిటిఓ వరలక్ష్మి తెలిపారు. డిప్యూటీ సిఎంఇ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళల సేపలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు సమాజభివృద్ధిలో కీలక పాత్ర

## – ఎమ్మెల్యే లోకం మాధవి



**నెల్లిమర్ల, మార్చి 8 (మేజర్ న్యూస్) :** మహిళలు సమాజభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పేర్కొన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రామతీర్థంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అదిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు ధీటుగా రానిస్తున్నారని కొనియాడారు. సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళలు ఆర్థిక సాధికారత సాధించాల్సి అవసరం ఉందన్నారు. దీనిలో భాగంగా మహిళా సాధికారత కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను పథకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత బలపడాలని ఆమె పిలుపునిచ్చారు. అంతే కాకుండా కూటమి ప్రభుత్వం మహిళలకు చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించడానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని, కౌన్సిలర్ జనా సంధ్యారాణి, ఎఎంసి వైస్ చైర్మన్ బాసి దుర్గ, మాజీ సర్పంచి కోటపాటి పద్మలత, జనసేన నాయకులు చనమల్లు వెంకటరమణ, డ్వాక్రా, అంగన్ వాడీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కోసం వెయ్యికళ్లతో ఎదురుచూపులు



**బాడంగి, మార్చి 8 (మేజర్ న్యూస్) :** మండలంలోని సొంత స్థలం ఉన్నప్పటికీ ఇల్లు లేని నిరుపేదలు ప్రభుత్వం నుంచి నూతన గృహాల మంజూరు కోసం వెయ్యికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా సొంతింటి కలను గుండెల్లో పెట్టుకున్న వారు ప్రభుత్వ గృహ పథకంపై ఆశలు పెట్టుకుని ఎదురుచూస్తున్నారు. కొంతమంది దురదృష్టవశాత్తు పాత ఇళ్లు కూలిపోవడంతో అద్దె ఇళ్లలో నివసిస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సొంత ఇంటి కల నెరవేరాలని ఆశిస్తూ నూతన గృహం మంజూరు కోసం ఇప్పటికే దరఖాస్తులు సమర్పించి ఎదురు చూస్తున్నారు.

ఈ విషయమై మండల హౌసింగ్ ఇన్‌చార్జి ఏఈ టి. రామకృష్ణను సంప్రదించగా, 2.0 గృహ పథకం కింద మండలంలో మొత్తం 1198 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. గ్రామాల వారీగా చూస్తే ముగడ పంచాయతీలోనే అత్యధికంగా 150 మంది సొంతింటి కోసం దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా గతంలో మండలానికి 1,316 గృహాలు మంజూరు కాగా అందులో 1,188 గృహాలు పూర్తయ్యాయి. ఇంకా 128 గృహాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉగాది నాటికి 101 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఎంపీడీవో ఎస్. రామకృష్ణ లక్ష్యంగా నిర్ణయించినప్పటికీ, ఇప్పటి వరకు 14 ఇళ్లు మాత్రమే పూర్తి అయ్యాయి అని వెల్లడించారు. మిగిలిన గృహాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని, లేకపోతే వాటిని రద్దు చేసే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఇదిలా ఉండగా మార్చి నెల చివరి వారంలో నూతన గృహాలను ప్రభుత్వం మంజూరు చేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. సొంతింటి కల సాకారం కావాలని ఆశిస్తూ మండలంలోని నిరుపేదలు ప్రభుత్వం నుంచి త్వరిత నిర్ణయాన్ని ఆశగా ఎదురుచూస్తున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**బొబ్బిలి, మార్చి 08 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి ఉప ఖజానా అధికారి, పీ.వీ.పద్మనాభం ఆధ్వర్యంలో బొబ్బిలి రామభద్రపురంలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులు, ఉద్యోగినులకు ఉత్తమ మహిళ 2026 పురస్కారాలు ప్రధానం చేయబడ్డాయి.75 మంది మహిళలకు ఈ సందర్భంగా ముఖ్య అతిథులు చేతుల మీదుగా ఘనంగా సత్కారం చేశారు.ముఖ్య అతిథులుగా న్యాయమూర్తులు హేమా స్రవంతి జానకిరామ్, మద్ది రోహిణి రావు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పి.భవాని పాల్గొన్నారు. మహిళలు కుటుంబ బాధ్యతలు తో పాటు ఉద్యోగ బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, వారికి మరింత సహాయ సహకారాలు అందించాలని ఆకాంక్షించారు.

ప్రతి రంగంలో మహిళలు ముందుకెళ్లాలని కోరారు.ముఖ్యంగా మహిళా విద్యకు పెద్దపీట వేయాలని ఆకాంక్షించారు. కుటుంబ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ ఉద్యోగాలు సైతం అంది పుచ్చుకుంటూ ఉన్నత శిఖరాలకు మహిళలు చేరుకుంటున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప ఖజానా బొబ్బిలి కార్యాలయం సిబ్బంది స్వాతి, అప్పలనాయుడు, కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# రూ.1013.23 కోట్ల మెగా చెక్కులు అందజేసిన జిల్లా కలెక్టర్

**- మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా లబ్ధిదారులకు అందజేత**



విశాఖపట్నం, మార్చి 08:- 2025-26 ఆర్థిక సంవత్సరంలో వివిధ పథకాల కింద బ్యాంకు లింకేజి కింద సమకూర్చిన రూ.1013.23 కోట్ల విలువగల మెగా చెక్కులను సంబంధిత లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అందజేశారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు సాధించిన ప్రగతిని వివరిస్తూ డి.ఆర్.డి.ఎ., మెప్మా శాఖలు లబ్ధిదారులకు అందజేసిన రుణాలు, ఇతర ఆర్థిక సాయం తాలుక నివేదికలను ఆదివారం ఏయూ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించాయి. దానిలో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన పథకాల కింద లబ్ధిపొందిన మహిళా సంఘాల సభ్యులకు చెక్కులు సిద్ధం చేశారు. వాటిని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి చేతుల మీదుగా అందజేశారు. వాటిలో డి.ఆర్.డి.ఎ. ఆధ్వర్యంలో సమకూర్చిన రూ.256.14 కోట్ల చెక్కు, జీవీఎంసీ - అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ (యు.సి.డి.) సమకూర్చిన రూ.747.69, పీఎం స్వానిధి కింద సమకూర్చిన రూ.9.40 కోట్ల విలువ గల చెక్కులు ఉన్నాయి. డి.ఆర్.డి.ఎ. పీడీ లక్ష్మీపతి, అదనపు కమిషనర్ సత్యవేణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహిళా పోలీసులకు ఘన సన్మానం..

**- మహిళా దినోత్సవం సందర్భంగా పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కార్యక్రమం**





**పెందుర్తి, మార్చి 8, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశాఖ పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసు సిబ్బందిని గౌరవిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కె.వి. సతీష్ కుమార్ మహిళా సిబ్బందిని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సీఐ సతీష్ మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని, కుటుంబం నుంచి సమాజం వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో కూడా మహిళా సిబ్బంది తమ కర్తవ్యాలను అంకితభావంతో నిర్వర్తిస్తూ ప్రజలకు భద్రత కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలని, తమ హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. సమాజంలో మహిళల పట్ల గౌరవ భావన పెరగాలని, మహిళల సాధికారతే సమాజ అభివృద్ధికి మూలాధారమని తెలిపారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించి వారికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పక్క స్కేచ్ తో ప్రేముకుడు పై హత్యాయత్నం..?

**- యువకుడకు తీవ్ర గాయాలు,ఆసుపత్రిలో చికిత్స**

**- నాయకులు జోక్యం తో కేసు రాజీకి యత్నం..!!**

**- ఆనందపురం పోలీసులు తీరుపై విమర్శలు..?**



**ఆనందపురం, మార్చి 8, మేజర్‌న్యూస్:** విశాఖ ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో పక్క స్కేచ్ తో యువకుడికి పై హత్యాయత్నం కు తెగబడ్డారు..!!దీనితో యువకుడు ప్రాణాపాయం స్థితి కి చేరుకున్నాడు ఈ ఘటన ఆనందపురం కలకలం రేపింది.!! ప్రస్తుతం గాయపడిన యువకుడు విశాఖ మేడి కవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వివరాల్లోకి వెళితే.. ఆనందపురం మండలం చందక పంచాయతీ పాలవలస గ్రామం లోని స్నేహితురాలు ఇంటికి రప్పించి కొంతమంది యువకులు గాయపరిచి తీవ్ర అపస్మాల స్థితిలో ఉండడంతో, అతన్ని మొదట కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై తండ్రి ఆనందపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన కుమారుడిని పథకం ప్రకారం పాలవలస గ్రామానికి రప్పించి అర్ధరాత్రి సమయంలో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పాలవలస గ్రామానికి చెందిన యువకులు ఈ దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. మొబైల్ ఫోన్‌లో ఉన్న నంబర్ ఆధారంగా అతని మిత్రుడు ఫోన్ చేసి సాయి చావుబతుకుల మధ్య ఉన్నాడని తనకు సమాచారం అందించినట్లు తెలిపారు. ఆ సమయంలో తాను లారీ డ్యూటీలో ఉండగా కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి కేజీహెచ్‌కు వెళ్లి చూడగా సాయి అపస్మారక స్థితిలో ఉన్నాడని చెప్పారు.దీనితో మెరుగైన వైద్యం కోసం మెడికవర్ హాస్పిటల్ కి తరలించారు.ప్రేమ వ్యవహారం కావడంతో ఈ దాడి చేసినట్లు సమాచారం.!! ఫిర్యాదు అందుకున్న పోలీసులు స్థానిక రాజకీయ నేతలు హడావుడి కావడంతో రాజీ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది..! దీనితో ఆనందపురం పోలీసుల తీరు పై స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..!!

# నేడు జివిఎంసిలో పీజీఆర్ఎస్



**విశాఖపట్నం, మార్చి 8, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, పునర్వ్యవస్థీకరణ చెందిన భీమిలి, మధురవాడ, ఈస్ట్, వెస్ట్, సౌత్, నార్త్, పెందుర్తి ,గాజువాక, అగనంపూడి అనకాపల్లి జోన్ల కార్యాలయాల్లోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్టు జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటనలో తెలిపారు. నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చుని తెలియచేశారు.

# కలెక్టరేట్‌లో నేడు పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్

**- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



**విశాఖపట్నం, మార్చి 08, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు జరుగుతాయని, రెవెన్యూ అధికారులతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను పూర్తి వివరాలతో సమర్పించాలని సూచించారు. అలాగే 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 సేవలు, వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఇప్పటివరకు ఆయా శాఖలకు అందిన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలపై సమీక్ష ఉంటుందని, సంబంధిత నివేదికలతో అధికారులు నిర్ణీత సమయానికి రావాలని ప్రకటన ద్వారా ఆదేశించారు.

# ఘనంగా శ్రీ రామ బాల భక్త సమాజం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**అక్కయ్యపాలెం, మార్చి 8, మేజర్‌న్యూస్:** తాటిచెట్లపాలెం లో వున్న శ్రీ రామ బాల భక్త సమాజం సీతారామాలయం లో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం ఘనంగా జరిగింది. గౌరవ అధ్యక్షులుగా నగిరెడ్ల గోవింద్ రెడ్డి, అధ్యక్షులు గా బోర వర శంకర రెడ్డి కార్యదర్శి గా బోర అప్పలరెడ్డి క్యాషియర్ గా బోర వాసురెడ్డి, ఆడిటర్ గ నంబారి మహేష్ నూతన కార్యవర్గ సభ్యులు గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు శ్రీ రాముని ఆజ్ఞతోనే ఈ నూతన కమిటీ కొలువు దీరిందని, ఆలయ అభివృద్ధి కి కమిటీ సభ్యులు అందరూ కలిసి కట్టుగా కృషి చెయాలని ఆకాంక్షిశీచారు. ఈ కార్యక్రమంలో భక్తులు,నాయకులు మహిళా సంఘం సభ్యులు, నాలుగు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# సూర్య శ్రీకాకుళం జిల్లా

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**- మహిళా సంక్షేమంలో ఏపీ నెం.1 అని ఎమ్మెల్యే గోండు శంకర్ తెలిపారు - కూటమి ప్రభుత్వం లో మహిళలకీ ప్రత్యేక ప్రాధాన్యత**

**శ్రీకాకుళం మార్చి 8 మేజర్ న్యూస్:**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారండిన శ్రీకాకుళం మున్సిపల్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గోండు శంకర్ పాల్గొని మహిళలకుఅంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సంక్షేమం విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే ముందంజలో ఉందని పేర్కొన్నారు. మహిళ పాత్ర సమాజంలో ఎంతో గొప్పదని అన్నారు. సృష్టికి మూలమైన మహిళ తల్లిగా, భార్యగా, కూతురిగా, చెల్లిగా ప్రతి మనిషి జీవితంలో అమూల్యమైన పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఉత్తరాంధ్ర మహిళల కష్టపడే తత్వం, ఆత్మాభిమానం, ఓర్పు ప్రత్యేకమని, తెల్లవారుజామునే ఇంటి పనులు చూసుకునే గృహిణి నుంచి పొలాల్లో కష్టపడే రైతు మహిళల వరకు, ఉద్యోగాల్లో బాధ్యతలు నిర్వర్తించే మహిళల నుంచి చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్న యువతుల వరకు అందరూ సమాజ అభివృద్ధికి కీలకంగా నిలుస్తున్నారని అన్నారు.మహిళలను ఇంటికే పరిమితం చేసిన రోజులు పోయిన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా అప్గ్రేడ్ చేసినట్టు వెల్లడించారు. మహిళల గృహ స్వప్నాలను నెరవేర్చే దిశగా ఇప్పటికే 3 లక్షల ఇళ్లు అందించామని, రాబోయే



ఉగాది నాటికి మరో లక్ష గృహ ప్రవేశాలు జరగనున్నాయని తెలిపారు.మహిళల ఉపాధి కోసం లక్ష కుట్టు మిషన్ల పంపిణీకి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కుప్పంలో విద్యార్థినులకు 5,555 సైకిళ్లు పంపిణీ చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వంలో మహిళలపై నేరాలు తగ్గాయని కూడా ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలను గౌరవించాలని, వారి కలలకు రెక్కలు కట్టాలని, ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ,ఆర్డీవో సాయి ప్రత్యూష, ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతి మరియు కూటమి మహిళలు తదితరులు పాల్గొన్నారు .

## మహిళల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**-మహిళా దినోత్సవంలో ఎమ్మెల్యే కూన రవికుమార్**

**-సూపర్ సిక్స్ హామీలతో మహిళలకు ఆర్థిక భద్రత**

**ఆమదాలవలస, మార్చి 8, మేజర్ న్యూస్:**మహిళల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి, సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. మహిళల కోసం ప్రవేశపెట్టిన పలు ముఖ్య కార్యక్రమాలను ఆయన వివరించారు. రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి మహిళకు ఆర్థిక భద్రత కల్పించే పథకాలు, స్వయం ఉపాధి అవకాశాలు, మహిళా సంఘాలకు ప్రోత్సాహం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం ప్రాధాన్యతగా అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలంతా తమ సాధికారత కోసం ప్రయత్నం చేయాలని అన్నారు. మహిళలకు సమాన హక్కులు, గౌరవం, సమాన అవకాశాల కోసం జరిగిన ఉద్యమాల ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందని అన్నారు. మహిళలు కుటుంబానికి మాత్రమే పరిమితము కాకుండా సమాజ అభివృద్ధిలో కూడా ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. విద్య, వైద్యం, విజ్ఞాన శాస్త్రం, క్రీడలు, రాజకీయాలు వంటి అనేక రంగాలలో మహిళలు గొప్ప విజయాలు సాధిస్తున్నారని వారి స్ఫూర్తిగా తీసుకొని నేటి తరం మహిళలు సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని అందులో భాగంగా విద్య, వైద్య, రాజకీయ, క్రీడల, అంతరిక్షంలో కూడా మహిళలు చరిత్ర పుటాలల్లో నిలిచారని గుర్తు చేశారు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి సాధ్యం అన్నారు.



ఉమ్మడి ఏపీలో మొదటిలో మహిళలకు ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలులోకి తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే సాధ్యమన్నారు.దీపం పథకంతో ఉచిత గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. మహిళా పారిశ్రామికవేత్తలకు స్వయం సహాయక సంఘాల ద్వారా వ్యాపారాలు ప్రారంభించేందుకు టిడిపి ప్రభుత్వం భారీగా రుణాలు ఇస్తుందన్నారు. అంతేకాకుండా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఉద్యోగం అడిగే మహిళ కాకూడదని, ఉద్యోగాలు ఇచ్చే మహిళగా తయారు చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు. డ్వాక్రా సంఘాలను భారతదేశానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని అన్నారు. మహిళల భద్రత కోసం శక్తి టీమ్స్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఆకతాయిల వేధింపులు అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న కూటమి ప్రభుత్వానికి మహిళలు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. అనంతరం వివిధ రంగాలలో ప్రతిభ కనపరిచిన మహిళా సోదరీమణులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు మొదలవలస రమేష్, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, మాజీ వైస్ చైర్ పర్సన్ కూన వెంకట రాజ్యలక్ష్మి, పిఎసిఎస్ అధ్యక్షులు సిమ్మా మాధవి, టిడిపి మహిళా నాయకురాలు బోయన సునీత, కణితి విజయలక్ష్మి , రెడ్డి గౌరీ, కూన అమ్మాజీ, ఎన్ని శ్రీదేవి, పైడి లక్ష్మి, పైడి సుగుణ, నియోజవర్గంలో ఉన్న మహిళా మణులు, ఎంపీడీవో, ఏపిఎం లు, పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ గెలిపే లక్ష్యం కావాలి

**-మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్.**

**- నరసన్నపేట వైకాపా పరిశీలకుడిగా బాధ్యతలు స్వీకరించిన అందవరపు సూరిబాబు.**



**నరసన్నపేట మార్చి 8 మేజర్ న్యూస్:** “నరసన్నపేట నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలి” అని పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలు, పార్లమెంట్ స్థానాన్ని రాబోయే ఎన్నికల్లో గెలిచేందుకు నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని, వైయస్సార్సీపి కుటుంబ సభ్యులుగా అందరూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కృష్ణ దాస్ అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని



ప్రసంగించారు.నియోజకవర్గ పరిశీలకులుగా అందవరపు సూరిబాబు ప్రమాణ స్వీకారం :వైకాపా కళింగ వైశ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ నాయకులు అందవరపు సూరిబాబు నరసన్నపేట నియోజకవర్గ పార్టీ పరిశీలకులుగా నియమితులైన సందర్భంగా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులు కుంభ రవిబాబు పార్టీ ప్రమాణ పత్రాన్ని చదివి, ప్రమాణం చేయించిన అనంతరము సూరిబాబు బాధ్యతలు స్వీకరించారు. పార్టీ క్రమశిక్షణను పాటిస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.యువనేత భాగస్వామ్యం::ఈ



కార్యక్రమంలో పార్టీ యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య పాల్గొని నూతన పరిశీలకుడు సూరిబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. అనుభవజ్ఞులైన అందువల్ల సూరిబాబు నియోజకవర్గ పరిశీలకులుగా నియమించడం హర్షించదగ్గ విషయమని, నియోజకవర్గ నాయకులతో సూరిబాబుకు సత్సంబంధాలు ఉన్నాయని, అందరం కలిసి మెలిసి బాధ్యతలను పంచుకుంటూ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని యువనేత కృష్ణ చైతన్య అన్నారు.యువతను, అన్ని వర్గాల ప్రజలను పార్టీ వైపు ఆకర్షించడంలోనూ సూరిబాబు సహకారంతో ముందుకు సాగుతామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల్లోనూ, పార్టీ కార్యక్రమాల్లోనూ కార్యకర్తలు చురుగ్గా పాల్గొనేందుకు నాయకులందరూ తమ వంతు సహకారం అందించాలని, నరసన్నపేట నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ పార్టీ బలాన్ని మరింత పెంచేందుకు పార్టీ పెద్దలతో కలిసి సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని చైతన్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, అనుబంధ విభాగ అధ్యక్షులు,క్లస్టర్ కో కోఆర్డినేటర్లు, సర్పంచ్లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఐసిడిఎస్, ఐకెపి వారి ఆధ్వర్యంలోఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకొండ సబ్ కలెక్టర్ స్వప్న జగన్నాథ్ పవర్ మరియు పాలకొండ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బొమ్మాలి భాను సుధాకర్ హాజరైనారు. కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల ఉద్దేశించి గౌరవ సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు సామాజికంగా ఆర్థికంగా మానసికంగా విద్యా పరంగా ఉన్నతమైనటువంటి స్థాయిలోకి ఎదగాలని, మహిళలు వంటింటికి పరిమితం కాకుండా, అటువంటి ఆలోచనలను విడిచిపెట్టి అన్ని రంగాల్లో అభివృద్ధిలో, వ్యాపార పరంగా, విద్యాపరంగా ముందుకు రావాలని ప్రతి ఒక్కరూ ఉన్నతమైనటువంటి స్థాయిలలో ఉండడానికి ఉన్నత విద్య లభ్యసించాలని ఆకాంక్షించారు.

# మహిళలకు అండగా తెలుగుదేశం ప్రభుత్వం

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర శుభాకాంక్షలు



**పార్వతీపురం, మార్చి 8 (మేజర్ న్యూస్) :** మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నది తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమేనని ఎమ్మెల్యే భోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పార్వతీపురం కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఆదివారం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ డిప్యూటీ కలెక్టర్ సహా జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్వతీపురం నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాలకు చెందిన మహిళలు, మహిళ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పటి నుండి మహిళల కోసం అనేక కార్యక్రమాలు అమలు చేశారని గుర్తు చేశారు. ఆస్తులు మహిళలకు సమానవాటా సహా అనేక పథకాలు చేపట్టారని తెలిపారు.

ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలతో దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో మహిళలకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నారని చెప్పారు. మహిళల ఆర్థిక స్వావలంబన, భద్రత కోసం ప్రభుత్వం చేస్తున్న కృషి మరువలేనిదని, తరతరాలుగా వంటింటికీ పరిమితమైన లక్షలాది మంది మహిళలను స్వయం ఉపాధితో పారిశ్రామికవేత్తలుగా, ఆర్థికంగా స్వతంత్రులుగా తీర్చిదిద్దుతున్నారు న్నారు. మహిళల వంటింటి కష్టాలు తీర్చే సంకల్పంతో, సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, మహిళలకు ప్రయాణ స్వేచ్ఛను, సమాన అవకాశాలను కల్పిస్తూ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించారని చెప్పారు. భద్రత విషయంలో జీరో టాలరెన్స్. దాడులు, ఆకతాయిల ఆగడాలను అరికట్టడం, సోషల్ మీడియా వేధింపులపై ఉక్కుపాదం మోపుతూ నిర్భయమైన వాతావరణం కల్పించడం, పేదరికం చదువుకు అడ్డం కాకూడదని, పిల్లలను బడికి పంపే ప్రతి తల్లికి ఏటా రూ. 15,000 ఆర్థిక సాయం అందిస్తున్నారని పేర్కొన్నారు.







## దుగ్గేరులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**మక్కువ, మార్చి 9 (మేజర్ న్యూస్) :** అంతర్జాతీయ మహిళా పోరాట దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నాడు మండలంలో దుగ్గేరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ సభ్యులు పి కృష్ణవేణి హాజరయ్యారు. స్త్రీ విముక్తి సంఘటన నాయకురాలు కె లక్ష్మి అధ్యక్షత నిర్వహించిన సభలో స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర కమిటీ సభ్యులు పి కృష్ణవేణి మాట్లాడుతూ.. మహిళలపై తరతరాలుగా జరుగుతున్న అనేక రకాల దోపిడీ, పితృస్వామ్య వివక్షకు వ్యతిరేకంగా పోరాడేందుకు, పోరాడుతున్న వారికి స్ఫూర్తిగా ఉండే విధంగా 1910 మార్చి 8వ తేదీన మహిళా పోరాట దినంగా జర్మనీకి చెందిన కార్ల జట్కిన్ ప్రకటించారని తెలిపారు. నాటి నుండి ప్రపంచం మొత్తం నేటి దినాన్ని మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నారని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి రైతు కూలీ సంఘం నాయకులు పీడిక అసిరి, గిరిజన నాయకులు మర్రి చెంచు, స్త్రీ విముక్తి సంఘటన నాయకులు బుగిలమ్మ, అమ్మడమ్మ, జయసుధ, జోగులమ్మ, పద్మ పాల్గొన్నారు.

## ఎన్ఎంయు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



**పాలకొండ (మేజర్ న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆర్‌టిసి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సంఘం ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం జిల్లా మరియు శ్రీకాకుళం జిల్లాల మహిళా ఉద్యోగినులను సమావేశపరచి పాలకొండ డిపో గ్యారేజి ఆవరణలో నిర్వహించడం జరిగింది, ఈ వేడుకలకు విశిష్ట అతిధిగా పాలకొండ నియోజక వర్గ ఇంచార్జి పడాల భూదేవి ముఖ్య ఆహ్వానితులుగా కాపు కార్పొరేషన్ చైర్మన్ గండి రామినాయుడు, అరుకు పార్లమెంట్ నియోజక వర్గం కార్యదర్శి జయలక్ష్మి, పాలకొండ డిపో మేనేజర్ బి.సూర్యనారాయణ మూర్తి దంపతులు, అసిస్టెంట్ మేనేజర్ రమేష్ మరియు స్థానిక పీహెచ్‌సి వైద్యులు భాగ్యశ్రీ, హడ్డుబంగి ప్రధానోపాధ్యాయురాలు ఉమవాణి, జిల్లా ఎన్ జిఒ నాయకులు రంగా చారి, మరియు ఆర్‌టిసి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సంఘం రాష్ట్ర నాయకులు సుజాత, కేవిఆర్ నరసింగ రావు, వి.కోటేశ్వరరావు, జోనల్ కార్యదర్స్ బి.సూర్య రాములు, జిల్లా కార్యదర్శి శంకరరావు, హాజరు అయ్యి సమావేశములో మహిళలు విశిష్టత గురించి ప్రసంగించడం జరిగింది, పాలకొండ డిపో కార్యదర్శి శ్రీ రాజేష్ మరియు వారి కమిటీ సభ్యుల సహకారంతో పైకార్యక్రమంను ఆద్యంతం ఉత్సాహభరితంగా నిర్వహించి కార్యక్రమం అనంతరం పాల్గొన్న అందరికి బహుమతులు అందించి సత్కారించడం జరిగింది.

# నందివానివలస, తోటపల్లి పరిసరాల్లో ఏనుగులు సంచారం

### – భయాందోళనలు వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు – పంట పొలాలకువెళ్లేందుకు భయపడుతున్న రైతులు



**గరుగుబిల్లి, మార్చి 8, మేజర్ న్యూస్ :** కొమరాడ,జిఎంవలస మండలాల పరిధిలోని ఆయా గ్రామాలలో సంచరిస్తున్న ఏనుగులు గుంపు ఆదివారం ఉదయం మండల పరిధిలోని నందివానివలస గ్రామ సమీపంలోని పరిసరాల్లో సంచరిస్తున్నాయి. నందివానివలస గ్రామ సమీపంలోని చెరువులో కొంత సమయం సేదదీరిన ఏనుగుల గుంపు అనంతరం తోటపల్లి గ్రామ సమీపంలోని పంట పొలాల్లో సంచరించాయి. తోటపల్లి నందివాని వలస పరిసరాల్లో ప్రస్తుతం కరిరాజులు సంచరిస్తుండడంతో ప్రస్తుతం పొలాల్లో ఉన్న నువ్వు పంటతో పాటు తదితర పంటలను ధ్వంసం చేస్తున్నాయని రైతులు పేర్కొంటున్నారు. అలాగే పంట పొలాల్లోని వ్యవసాయ మోటార్లను ధ్వంసం చేస్తాయని రైతులు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నందివానివలస,తోటపల్లి గ్రామ సమీపంలో సంచరిస్తుండడం తో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియ జేశామని అటవీ శాఖ అధికారులు తెలిపారు. తక్షణమేఈ ప్రాంతం నుంచి ఏనుగులను తరలించేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టా లని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# క్రీడలలో మెమోంట్ అందుకున్న సీతానగరం ఎస్ఐ హేమలత

**సీతానగరం మార్చి 8 (మేజర్ న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారంనాడు జిల్లాలో జరిగిన కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఎం హేమలత జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి, అదనపు ఎస్పీ వెంకటేశ్వరరావు, సబ్ డివిజన్ ఏఎస్పీ మనీషారెడ్డిల చేతుల మీదుగా క్రీడలలో మొదటి స్థానాన్ని సాధించడం పట్ల మెమొంటో అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఎస్సై తెలిపారు. ఆదివారం సాయంత్రం మహిళా దినోత్సవ సందర్భంగా స్టేషన్లో అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గత రెండు రోజులుగా జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనముగా నిర్వహించారని, మహిళ అధికారులు మహిళా ఉద్యోగులు పోలీస్ సిబ్బంది ఎంతో ఆనందం వ్యక్తం చేశారని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహణ వలన మానసిక ఒత్తిడి తొలగి ఉద్యోగ బాధ్యతలను మరింత సక్రమముగా చేయడానికి తోడ్పడతాయని తెలిపారు..



## ప్రొహిబిషన్&ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహన వేలం



**సీతానగరం మార్చి 8 మేజర్ న్యూస్ :** నేడు డిప్యూటీ కమీషనర్ విజయనగరం వారి ఆదేశాలను అనుసరించి పార్వతీపురం అసిస్టెంట్ ప్రొహిబిషన్&ఎక్సైజ్ సూపరింటెండెంట్ వారి ఆధ్వర్యంలో సీతానగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి ఒక పాత కేసులో పట్టుబడిన ఒక ఆటోను సీతానగరం ప్రొహిబిషన్ఎక్సైజ్ స్టేషన్ ఆవరణంలో సాయంత్రం నాలుగు గంటలకు వేలం వేయుచున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు పాల్గొవాలని ఆమె కోరారు. వివరాలకు నేరుగా తన కార్యాలయంకు వచ్చి సంప్రదించవచ్చని ఆమె తెలియజేశారు.

# మహిళల పురోగతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## – వైస్ ఎంపీపీ పాలవలస గౌరు – ఎరుకుల పాకలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**బాడంగి, మార్చి 8, (మేజర్ న్యూస్) :** మండలంలోని లక్ష్మీపురం మధుర గ్రామం ఎరుకలపాకలలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వైస్ ఎంపీపీ పాలవలస గౌరు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళా సేవామూర్తి, గ్రామ సర్పంచ్ పాలవలస పార్వతి సహా పలువురు మహిళలను దుస్సాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు మహిళలను వంటింటికే పరిమితమైన వారిగా భావించేవారని, కానీ నేడు వారు అంతరిక్షాన్ని సైతం తాకే స్థాయికి ఎదిగారని అన్నారు. పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో మహిళలు ముందడుగు వేస్తూ విశేష విజయాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. నేటి సమాజంలో మహిళలు అడుగుపెట్టని రంగం లేదని, వారి సేవలు సమాజ అభివృద్ధికి కీలకమని కొనియాడారు.

స్వార్థం లేకుండా, కల్మషం లేని మనసుతో సేవ చేయగలిగేది అమ్మ మాత్రమేనని, అలాంటి మాతృ మూర్తులకు శతకోటి వందనాలు అర్పిస్తున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలపడుతూ సమాజంలో గౌరవప్రదమైన స్థానం పొందాలని ఆకాంక్షించారు. మహిళా సాధికారత కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మహిళలు ఆర్థిక శక్తిగా, పారిశ్రామిక వేత్తలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# గోల్డ్ మెడల్ సాధించిన డాక్టర్ బొబ్బిలి కృష్ణ చైతన్య

## – గ్యాస్ట్రో ఎంటరాలజీలో అత్యుత్తమ ప్రతిభ



**విజయనగరం, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా గంట్యాడ మండలం గొడియాడ గ్రామానికి చెందిన డాక్టర్ బొబ్బిలి కృష్ణ చైతన్య వైద్య విద్యా రంగంలో అసాధారణ ప్రతిభ కనబరిచి జిల్లా కీర్తిని దశదిశలా చాటారు. జీర్ణకోశ వ్యాధుల చికిత్సకు సంబంధించిన ఉన్నత విద్యలో ( డిఎం-గ్యాస్ట్రోఎంటరాలజీ) రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించి, విశ్వవిద్యాలయ స్థాయిలో బంగారు పతకాన్ని అందుకున్నారు. 800 మార్కులకు గాను 576 మార్కులు సాధించి రాష్ట్రంలో ప్రథముడిగా నిలిచారు. డాక్టర్ కృష్ణ చైతన్య తండ్రి బొబ్బిలి నరసింహమూర్తి వృత్తిరీత్యా న్యాయవాది,తల్లి కొండమ్మ గృహిణి. డాక్టర్ కృష్ణ చైతన్య పెద్దన్నయ్య మురళీ జిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్‌గా పని చేస్తుండగా, పెద్ద వదిన రజిని బ్యాంక్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. అదే విధంగా రెండో అన్నయ్య డాక్టర్ బొబ్బిలి రవి కిషోర్ విజయనగరంలో ఒక ప్రముఖ ఆసుపత్రిలో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్‌గా, రెండో వదిన డాక్టర్ స్ఫూర్తి ఆప్తమాలజిస్ట్ గా బాడంగి ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. అందరికంటే చిన్నవాడైన డాక్టర్ కృష్ణ చైతన్య గ్యాస్ట్రో విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. డాక్టర్ కృష్ణ చైతన్య భార్య డాక్టర్ గాడి దేదీప్య గైనకాలజిస్ట్ గా వైద్య విద్యను అభ్యసిస్తున్నారు. డాక్టర్ కృష్ణ చైతన్య మామ డాక్టర్ గాడి ప్రసాద్ విజయనగరంలో ప్రముఖ హోమియో వైద్యుడిగా గుర్తింపు పొందగా, అత్త డాక్టర్ శారద విజయనగరం పశుసంవర్ధక శాఖలో ఏడీగా పనిచేస్తున్నారు. చిన్నప్పటి నుండి చదువులో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న డాక్టర్ కృష్ణ చైతన్య తాను పుట్టి పెరిగిన, తనని ఇంతటి స్థానంలో నిలిపిన విజయనగరంలోనే ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ఉన్నానని చెప్పారు. ఆహారపు అలవాట్లు, ఒత్తిడి వంటి అనేక రకాల కారణాల వల్ల జీర్ణకోశ సమస్యలు వస్తాయని ఆయన తెలిపారు.

# అందరికీ అన్నివేళలా అందుబాటులో ఉంటా : ఇప్పలవలస సర్పంచ్ బెహరా రమేష్



**మెరకముడిదాం మార్చి 8 (మేజర్ న్యూస్) :** మండలంలోని ఇప్పలవలస గ్రామంలో నూతన విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ స్థానిక సర్పంచ్ బెహరా రమేష్ అలియాస్ ఉమా రామలింగేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు. రైతులు వ్యవసాయ అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ బెహరా. రమేష్, ఎంపీటీసీ కెంగువ. సత్యవతి, కెంగువ.సాంబమూర్తి, కెంగువ. రంగనాయకులు, ఉప సర్పంచ్ చింత సత్యానారాయణ, చింతపల్లి. రామా రావు, కెంగువ. మురళి, వరదా. సత్యనారాయణ, మిరియాల. రాంప్రసాద్, వాకపల్లి. ప్రసాద్, చింతపల్లి. వెంకటరమణ, పెనుమజ్జి ప్రసాద్ తదితర పెద్దలు, రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా సర్పంచ్ బెహరా రమేష్ ది ఓ ప్రత్యేక శైలి. సాధారణంగా ట్రాన్స్ఫార్మర్ లో సాంకేతిక సమస్య తలెత్తితే, ఎవరైనా ఎలక్ట్రీషియన్ ను సంప్రదించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారు. కానీ తానే స్వయానా అధికారులతో మాట్లాడి సమస్య వెంటనే పరిష్కారం అయ్యే టట్లు చేస్తారు సర్పంచ్ రమేష్.. ఆలస్యమైతే రైతులకు ఇబ్బంది కలుగుతుందని, రైతుల సమస్య తన సమస్యగా భావించి సమస్య పరిష్కారం అయ్యే వరకూ ఆయన వదలరు. ఒక్క రైతుల సమస్యనే కాదు గ్రామస్తులకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తారు సర్పంచ్ రమేష్. అందుకే స్థానికులు సర్పంచ్ రమేష్‌ను ఎంతగానో అభిమానిస్తూ భావిస్తుంటారు.

# జేఎన్టీయూ-జీవీ ఆధ్వర్యంలో ఘనంగా నడక ర్యాలీ

**విజయనగరం (మేజర్ న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురజాడ విజయనగర సాంకేతిక విశ్వవిద్యాలయంలో నడక ర్యాలీ ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ వి.వి. సుబ్బారావు, కార్యదర్శి ప్రొఫెసర్ జి. జయసుమ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళల గౌరవం, సాధికారతను ప్రతిబింబించే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. మహిళా సాధికారత మరియు ఫిర్యాదుల విభాగం ఆధ్వర్యంలో సమన్వయకర్త డాక్టర్ బి. నళిని పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాల అధిపతులు, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు తెల్లటి దుస్తులు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. క్యాంపస్ అంతా తిరుగుతూ మహిళల గౌరవం, భద్రత, సమాన అవకాశాలపై అవగాహన కల్పించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఉన్నత విద్యామండలి సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళల్లో ఉన్న ధైర్యం, సహనం, నాయకత్వ లక్షణాలను గుర్తించి గౌరవించడం సమాజం బాధ్యత అని వారు పేర్కొన్నారు.




# సుందరీకరణలో అయ్యప్ప స్వామి దేవాలయం



**విజయనగరం టౌన్ , మార్చి 8, మేజర్ న్యూస్ :** పూల్ బాగ్ అయ్యప్ప స్వామి దేవాలయం సుందరీకరణలో భాగంగా భక్తుల సౌకర్యార్థం దేవాలయంను అభివృద్ధి చేస్తున్నట్లు అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆల్తి నాగరాజు తెలిపారు. ఆదివారం దేవాలయం వద్ద జరిగిన సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ దేవాలయంనకు వచ్చే భక్తులకు మంచి సదుపాయాలు కల్పించాలని కమిటీ నిర్ణయించుకున్నట్లు తెలియజేసారు. ఆధునీకరణ, వసతుల కల్పనలో భాగంగా గర్భగుడి, ఆలయ మండపం, ఉపాలయాలు, ముఖ ద్వారం జూన్ నాటికి తొలివిడత నిర్మాణం పూర్తి చేస్తామని, నవంబర్ నాటికి మిగిలిన పనులు పూర్తి చేసేశీదుకు రూపకల్పన చేస్తున్నట్లు చెప్పారు. కోశాధికారి రవ్వా వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధి గురించి భక్తులు ధన, వస్తు రూపేణా అందించాలనుకునే వారు ఆలయ కార్యాలయంను సంప్రదించవచ్చునని అన్నారు. ఈ సమావేశంలో కమిటీ అధ్యక్షులు కట్టమూరి శంకర్రావు, పెంటపాటి రాంజీ, కలగర్ల సతీష్, యోగానంద్, కట్టమూరి మధు, దేవాలయం అర్చకులు తాతయ్యలు, వాసు తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో మీట్ ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన




**బొబ్బిలి, మార్చి 08 (మేజర్ న్యూస్) :** రాజా ఆర్.వి.జి.కె.రంగారావు మెమోరియల్ తైక్వాండో క్లబ్, శ్వేతాచలపతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో ఆదివారం గౌరవ శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) తైక్వాండో మీట్ ప్రారంభించడం జరిగింది. తైక్వాండో కోచ్ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ తైక్వాండో మీట్‌లో సుమారు 100 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ సంస్థల అధినేత మర్రాపు నాని, చింతా శారద, కలవరాయ పిఇటి కాలేజ్ ఎండీ రంభ చంద్రశేఖర్, ఇన్స్ట్రక్టర్ బల్లంకి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ అవార్డ్ ప్రదానం



**బొబ్బిలి, మార్చి 08 (మేజర్ న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ నేపథ్యంలో ప్రముఖ సామాజిక సేవా సంస్థ కారుణ్యఫౌండషన్ చీఫ్ ట్రస్టీ పివిఏ మెర్సీ రాజ్‌కు మహిళా దినోత్సవ అవార్డ్ తో సత్కరించారు. బొబ్బిలికి చెందిన హుదా ముస్లిం సంక్షేమ సంస్థ ప్రతి సంవత్సరం ఇచ్చే మహిళా దినోత్సవ సేవా అవార్డును కారుణ్యఫౌండషన్ సంస్థకు అందించారు. ఆదివారం హుదా సంస్థ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, కార్యదర్శి ఇంతియాజ్ ఆధ్వర్యంలో సంస్థ ప్రతినిధులు పివిఏ మెర్సీ రాజ్ ను కారుణ్య కార్యాలయంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేసి అవార్డ్‌ను అందించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ మెర్సీ రాజ్ కారుణ్య సంస్థ ముఖ్య ట్రస్టీగా ఉండిసంస్థ ద్వారా అనేక సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహించటానికి అవసరమైన ఆర్థిక వనరులను సమకూరుస్తూ కొన్ని సంవత్సరాలుగా సంస్థ అభివృద్ధిలో ముఖ్య భాగస్వామిగావుంటూ సేవలందిస్తున్నందుకు గాను మహిళ దినోత్సవ పురస్కారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. వీరితో పాటు కారుణ్య చైర్మన్ జెసి రాజు, హుదా సంస్థ సభ్యులు సయ్యద్ బాబ్జి, జాఫర్, హమీద్, షమ్మీ తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో మీట్ ప్రారంభించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, మార్చి 08: మేజర్ న్యూస్ :** రాజా ఆర్. వి. జి. కె.రంగారావు మెమోరియల్ తైక్వాండో క్లబ్, శ్వేతాచలపతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో ఆదివారం గౌరవ శాసనసభ్యులుఆర్.వీ. ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) తైక్వాండో మీట్ ప్రారంభించడం జరిగింది. తైక్వాండో కోచ్ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ తైక్వాండో మీట్‌లో సుమారు 100 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ సంస్థల అధినేత మర్రాపు నాని, చింతా శారద, కలవరాయ పిజిటి కాలేజ్ ఎండీ రంభ చంద్రశేఖర్, ఇన్స్పెక్టర్ బల్లంకి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండ కెంగువలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



**రామభద్రపురం, 8 మార్చి (మేజర్ న్యూస్) :** మండల పరిధిలో కొండ కెంగువగ్రామంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టారు సర్పంచ్ ప్రతినిధి కంచుపల్లి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 6 గంటల నుండి ఎప్పటినుండో పేరిగిపోయిన కాలువలో చెత్తాచెదారం తీయించి మరుగు నీరు పారే విధంగా పనులు చేపట్టారు గ్రామంలో ఉన్నటువంటి బోరు బావుల్లో శుభ్రం పరిచి క్లోరినేషనచేయించారు గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి ఆహ్లాదకరంగా గ్రామాన్ని తీర్చిదిద్దారు.

## ఉపాధ్యాయుడు 35వ సారి రక్తదానం



**నెల్లిమర్ల, మార్చి 8, మేజర్ న్యూస్ :** అత్యవసర పరిస్థితిలో ఉపాధ్యాయుడు 35వసారి రక్తదానం చేశారు. ఆదివారం నెల్లిమర్ల మిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పొగిరి లక్ష్మణ అనే వ్యక్తికి ఎ పాజిటివ్ 4 యూనిట్లు రక్తం అవసరమైంది. ఈ నేపథ్యంలో బంధువులు సాధన యువజన సంఘం అధ్యక్షుడు పి. దుర్గాప్రసాద్ కు సమాచారం ఇవ్వడంతో వెంటనే ఉపాధ్యాయులు మీసాల శ్రీనివాసరావు స్పందించి మిమ్స్ ఆసుపత్రికి వెళ్ళి 35వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పేషంట్ బంధువులు, సాధన యువజన సంఘం అధ్యక్షుడు దుర్గా ప్రసాద్, రక్త దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా దినోత్సవ అవార్డ్ ప్రదానం



**బొబ్బిలి, మార్చి 08 (మేజర్ న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ నేపథ్యంలో ప్రముఖ సామాజిక సేవా సంస్థ కారుణ్యఫౌండషన్ చీఫ్ ట్రస్టీ పివిపి మెర్సీ రాజ్ కు మహిళా దినోత్సవ అవార్డ్ తో సత్కరించారు.బొబ్బిలికి చెందిన హుదా ముస్లిం సంక్షేమ సంస్థ ప్రతి సంవత్సరం ఇచ్చే మహిళా దినోత్సవ సేవా అవార్డును కారుణ్యఫౌండషన్ సంస్థకు అందించారు. ఆదివారం హుదా సంస్థ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, కార్యదర్శి ఇంతియాజ్ ఆధ్వర్యంలో సంస్థ ప్రతినిధులు పివిపి మెర్సీ రాజ్‌ను కారుణ్య కార్యాలయంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేసి అవార్డ్ ను అందించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ మెర్సీ రాజ్ కారుణ్య సంస్థ ముఖ్య ట్రస్టీగా ఉండిసంస్థ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించటానికి అవసరమైన ఆర్థిక వనరులను సమకూరుస్తూ కొన్ని సంవత్సరాలుగాసంస్థ అభివృద్ధిలో ముఖ్య భాగస్వామిగావుంటూ సేవలందిస్తున్నందుకు గాను మహిళ దినోత్సవ పురస్కారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.వీరితో పాటు కారుణ్య చైర్మన్ జె సి రాజు,హుదా సంస్థ సభ్యులు సయ్యద్ బాబ్జి ,జాఫర్, హమీద్ ,షమ్మీ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను సత్కరించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, మార్చి 08 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో ఉన్న మహిళా ప్రజాప్రతినిధులు, మున్సిపల్, మెప్మా, వెలుగు, హెల్త్ డిపార్టుమెంటు సిబ్బందితో ఆదివారం కళాభారతిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) ముఖ్యఅతిథిగా హాజరయి, పలువురు మహిళలను దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళ లది ఎంతో కీలకపాత్ర అని, దేశ అభ్యున్నతిలో మహిళలు భాగస్వాములుగా ఉండి ప్రగతి వైపు నడిపిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర మహిళల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందని, ప్రతి ఇంటినుంచి ఒక మహిళా పారిశ్రామికవేత్తను తయారుచేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం, వివిధ విభాగాల మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లు సందర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, బొబ్బిలి నియోజకవర్గ స్పెషల్ అధికారి నూకరాజు, ఎంపీడీవో పి.రవి కుమార్, పట్టణ సిఐ కె.నారాయణరావు, నంబియార్ వేణుగోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.



## లేచింది మహిళా లోకం... దద్దరిల్లింది భూ ప్రపంచం...!

### అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఎంపీపీ ఉమాలక్ష్మి ఉద్ఘాటన



**తెర్లాం, మార్చి 8 మేజర్ న్యూస్ :** ప్రస్తుతం సమాజంలో మహిళలు ధీ రవనితలై విరాజిల్లుతూ లేచింది మహిళ లోకం.. దద్దరిల్లింది భూ ప్రపంచం...! అన్న రీతిలో మహిళలు విజృంభిస్తున్నారని స్థానిక ఎంపీపీ నర్సిపల్లి ఉమాలక్ష్మి బాబ్జి రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనాటి నవ సమాజంలో మహిళలు అన్నింటతానై.. అవనంతా ..ఆమె ఆధారమై సహనశీలిగా సంసారాన్ని చక్కదిద్దే కల్పవల్లిగా ..ఇంటికి దీపం ఇల్లాలుగా వెలు గొందుతున్న వీర వనితలగా కొనియాడారు. ప్రపంచానికి స్త్రీ విలువను చాటి చెప్పిన స్త్రీ మూర్తులందరికీ ఆమె తమ అభివందనాలు తెలియజేశారు. . స్త్రీ అంటే వంటింటి కుందేలు కాదని సకలశక్తుల సంయుక్త మూర్తి .అని సకల సద్గుణ సంపన్న సౌశీల్య సంపత్తి అని మహిళల పైన అనేక సూచనలు ఇచ్చారు.. అలాంటి మహిళలు ఈనాడు ప్రపంచంలో అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తూ పురుషులతో సమానంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ వెలుగొందుతున్న మహిళలందరికీ హృదయపూర్వక అభినందనలు మరోసారి తెలియజేశారు ఈ సందర్భంగా మహిళలందకి మండల అధికార అనదికారులు రాజకీయ ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు అందజేశారు.

## పిన్నవలసలో ఆఫ్ సారీ, గొల్లాదిలో వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీ నాయన

**బాడంగి, మార్చి 8 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలంలోని పిన్నవలస గ్రామంలో నిర్వహించిన ఆఫ్ సారీ కార్యక్రమానికి ఎమ్మెల్యే బేబీ నాయన హాజరై చిన్నారి రిషితను ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు మర్రిన రమేష్ కుమార్తె చిరంజీవి రిషిత ఆఫ్ సారీ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను అభినందించి, చిన్నారి రిషితకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మండలంలోని గొల్లాది గ్రామంలో దాసరి తిరుపతి కుమారుడు సతీష్ వివాహ మహోత్సవ రిసెప్షన్ కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, గ్రామ పెద్ద కన్నం నాయుడు, గొల్లాదిలో ఎమ్మెల్యే తో పాటు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గిరడ అప్పలస్వామి, ఇరు గ్రామాల కూటమి పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## మహిళలకు సత్కరించిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర





**పార్వతీపురం, మార్చి 8, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పార్వతీపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ఎమ్మెల్యే మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసీ పుష్పగుచ్చాలు అందజేశారు. అనంతరం మహిళలతో కలిసి కేకు కోసి వారికి తినిపించారు. మహిళలందరికీ శాలువాలతో సత్కరించి చిరు కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళలతో మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు.

# ప్రతి ఇంటా ఒక మహిళా పారిశ్రామికవేత్త ఉండాలి

**– మన్యం జిల్లా మహిళలు రికార్డు సృష్టించారు – మహిళా సాధికారతకు మన జిల్లానే దిక్సూచి – జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి వెల్లడి**





**పార్వతీపురం, మార్చి 8 (మేజర్ న్యూస్) :** ప్రతి ఇంటి నుంచి ఒక మహిళా పారిశ్రామికవేత్త రావాలని, మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా, ఆర్థిక స్వతంత్రతతో సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ప్రైవేట్ కళ్యాణ మండపంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి, పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయచంద్ర, జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలిలతో కలసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది సుమారు 8 వేల మంది మహిళలు కొత్తగా ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా (వ్యాపారవేత్తలు) రిజిస్టర్ చేసుకోవడం ఒక అద్భుతమైన శుభ పరిణామమని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం కంటే వందల రెట్లు అధికంగా ఫలితాలను సాధించి, మన్యం జిల్లా మహిళాభివృద్ధిలో రాష్ట్రానికే మార్గదర్శకంగా దిక్సూచిగా నిలిచిందని అన్నారు. ఒక మహిళ తన పట్టుదలతో కోట్ల రూపాయల వ్యాపారాన్ని నిర్మించి, అందరికీ ఆదర్శంగా నిలిచిన తీరును ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తుచేశారు.?ఆపదలో ఉన్న మహిళలకు అండగా నిలిచేందుకు వన్ స్టాప్ సెంటర్లు, ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. ?గతంలో ఇంటి యజమానిగా పురుషుడు మాత్రమే ఉండటం వల్ల మహిళలకు భద్రత ఉండేది కాదని, ఇప్పుడు ప్రభుత్వం ఇంటి పట్టాలను మహిళల పేరు మీదనే ఇవ్వడం వల్ల వారికి సామాజికంగా గొప్ప బలం చేకూరిందని పేర్కొన్నారు. గర్భధారణ సమయం నుంచి శిశువు జన్మించే వరకు ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మన్యం జిల్లా మహిళలు తమ ధైర్యం, పట్టుదలతో సమాజంలో అత్యున్నత స్థాయికి చేరుకున్నారని, మిగిలిన వారందరికీ వీరు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. అంతకుముందు ప్రాంగణంలో డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శన స్టాళ్ళను తిలకించి, అభిప్రాయ సేకరణ బోర్డుపై తన భావాన్ని వ్యక్తం చేశారు. స్థానిక శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర, జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, అరకు పార్లమెంట్ ఇంచార్జ్ తేజోవతి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబాలు బలోపేతం అవుతాయని అన్నారు.మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం చిన్న వ్యాపారులకు, సాధారణ మహిళలకు ఎంతో మేలు చేకూరుస్తోందన్నారు.ఈ సందర్భంగా 9,337 స్వయం సహాయక సంఘాల్లోని 62,954 మంది మహిళలకు చెక్కును అతిథులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, ఐసిడిఎస్ పిడి డా. టి.కనకదుర్గ, మెప్మా పిడి నాగభూషణరావు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.శ్యామల, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు ఉన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ మెంబర్ రావాడ సీతారాం సుడిగాలి పర్యటన



పాలకొండ, మేజర్ న్యూస్ పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనలో భాగంగా చివరి రోజు అయిన ఆదివారం పాలకొండ మండలంలో చిన్న మంగళాపురం, గరుగుబిల్లి, స్థానిక మున్సిపాలిటీ కస్పా వీధి 19వ వార్డు లలో సుడిగాలి పర్యటన చేపట్టి స్థానిక దళితుల ద్వారా అర్జీలు స్వీకరించారు. స్థానిక దళితులు చెబుతున్న సమస్యలు విన్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలో కస్పా వీధి సమస్యలు మరియు డ్రైనేజీ వ్యవస్థ చూసి విస్తు చెంది కస్పా వీధి డ్రైనేజీ వ్యవస్థ సమస్యను ముఖ్యమంత్రి, మున్సిపాలిటీ మంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని 19వ వార్డు డ్రైనేజీ వ్యవస్థ వలన దళితులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆయన ఆవేదన చెందారు. చిన్న మంగళాపురంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాలుని పరిశీలించి కమ్యూనిటీ హాల్ పునర్నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. గరుగుబిల్లి గ్రామంలో పర్యటించి స్థానిక అంబేద్కర్ విజ్ఞాన్ మందిర్‌కి గ్రామపంచాయతీ తీర్మానం చేసిన స్థలంలో శంకుస్థాపన కార్యక్రమం, భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా ఆల్ ఇండియా దళిత రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు బత్తిన మోహన్ ఆధ్వర్యంలో కలయ తిరుగుతూ స్థానిక దళితులు చెబుతున్న సమస్యలను ఆసక్తికరంగా వింటూ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో పాలకొండ డివిజన్ అధ్యక్షులు గురుబిల్లి రవికుమార్, మండల అధ్యక్షులు రాయి రామకృష్ణ, దళిత యువసేన నాయకులు నల్లబారిక సురేష్, పొట్నూరు రమేష్, లుంబురు సర్పంచ్ తిర్లంగి ఉపేంద్ర కుమార్, సుధాకర్, జగన్, రమేష్, గరుగుబిల్లి జై భీమ్ యూత్ చిన్న మంగళాపురం జై భీమ్ యూత్ కన్వీనర్ బంటు జ్ఞానారావు, గణపతి, కస్పా వీధి జై భీమ్ యూత్ ఎజ్జల అప్పన్న, టుంపల రాజా, తుమరాడ జై భీమ్ యూత్, ఉపసర్పంచ్ రాకోటి వెంకటరమణ ఉద్యోగ సంఘ నాయకులు బబ్బురు గణేష్ పాల్గొన్నారు.

# చినమేరంగిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**– మాజీ ఎమ్మెల్యే పుష్పశ్రీవాణిని సత్కరించిన వైకాపా నాయకులు**

**– జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు,వైకాపా కన్వీనర్ అచ్యుతరావులు**



**గరుగుబిల్లి, మార్చి 8 (మేజర్ న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ ఉప ముఖ్య మంత్రి కురుపాం మాజీ శాసన సభ్యులు పాముల పుష్ప శ్రీవాణికి ఆదివారం ఉమ్మడి విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల జిల్లా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు,మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుత రావు తదితరులు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రివర్యులు కురుపాం మాజీ శాసనసభ్యులు పాముల పుష్ప శ్రీవాణికి చినమేరంగిలో ఉమ్మడి విజయనగరం, పార్వతిపురం మన్యం జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు తోపాటు,మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు, పెద్దూరు గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెర్లి ఎల్లమునాయుడు, తోటపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల శంకర్రావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి మాధవరావు నాయుడు, తోటపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ మర్రాపు సత్యనారాయణ మాస్టారు, అంబటి గౌరునాయుడు, ముదిలి గౌరు నాయుడు,మార్కొండ వాసుదేవ రావు, మార్కొండ నూకంనాయుడు, వాకాడ కురిమినాయుడు, గంట తాతబాబునాయుడు, మిరియాల సింహాచలం నాయుడు, అశోక్ బ్రహ్మ, అక్కేన వెంకటనాయుడు, శెట్టి శ్రీనివాసరావు, గరుగుబిల్లి పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు బొబ్బిలి వెంకటదామోదరరావు, గుంట్రెడ్డి చంద్రశేఖరరావు, బొత్స తాతబాబునాయుడు,అంబటి శ్రీనివాసరావు,ముదిలి శంకర్రావు, ఉరిటి యాదవ్ తదితరులు మహి ళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేయడంతో పాటు పుష్పగుచ్చాలు అందజేశారు.అదే విధంగా మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రివర్యులు, కురుపాం మాజీ ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణిని ఘనంగా సత్కరించారు.ఈకార్యక్ర మంలో పలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పాలకొండలో ఉత్సాహంగా సత్య సాయి టాలెంట్ టెస్ట్



**పాలకొండ, మేజర్ న్యూస్ :** సరదా చదువులు ఆధ్వర్యంలో నిర్వహించిన సత్య సాయి టాలెంట్ టెస్ట్ పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఐదు మరియు ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం వీరఘట్టం మండల విద్యాశాఖ అధికారి 2 రాగోలు ఆనందరావు పర్యవేక్షణలో, సరదా చదువులు సంస్థ కన్వీనర్ మరియు కో కన్వీనర్ ఎన్వి రమణ మరియు మరడాన సంపత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఏడు మండలాల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న ఐదో తరగతి నుంచి 80 మంది, ఎనిమిదో తరగతి నుంచి 80 మంది విద్యార్థులు ఈ రాత పరీక్షకు హాజరైనారు. ఈ పోటీల్లో ఐదో తరగతి విభాగంలో ప్రతిభ చాటి మొదటి పది స్థానాల్లో నిలిచిన విద్యార్థులుగా లోహిత్ ఎమ్. సింగపురం, హిమశ్రీ పివిఆర్ పురం, హర్షవర్ధన్ పివిఆర్ పురం, జాస్విక సికబడి, ఎస్ గోవర్ధన్ రావివలస, హర్షవర్ధన్ తుమరాడ, ఎం.వాసు గరుగుబిల్లి, వాగ్దేవి కిమ్మీ, కౌశిత్ నాయుడు తప్పటపల్లి, నిఖిల్ కుమార్ రేగిడి మరియు నీలం అక్షయ ఎంపికయ్యారు. నిఖిల్ కుమార్, నీలం అక్షయలకు సమాన మార్కులు రావడంతో వీరిద్దరూ పదివ స్థానాన్ని పంచుకున్నారు. ఎనిమిదో తరగతి విభాగం నుంచి కే గీతిక హస్కో కాలనీ, ఢిల్లీశ్వరి మామిడిపల్లి, జయశంకర్ హట్కో కాలనీ, సూర్య నడుకూరు, ప్రవీణ్ కుమార్ అంబకండి, సురేంద్ర పాలవలస, పి షర్మిల పివిఆర్ పురం, బి గణేష్ హట్కో కాలనీ, కె హర్షవర్ధన్ మామిడిపల్లి, కే ప్రసన్న రావివలస తదితరులు తదుపరి జరగబోయే మౌఖిక పరీక్షకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థులకు కంటుమోజు రామ్మోహన్ మాస్టారు, తెన్నేటి పార్వతమ్మ, బల నిర్సేష్. లోచర హరిబాబు సహకారంతో త్వరలో బహుమతి ప్రదానం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో హేమిని కుమార్, సతీష్ కుమార్, బౌరోతు శంకర్రావు, చిన్న అప్పలనాయుడు, శారదామని, బుచ్చన్న, వాసుదేవరావు, త్రినాధ, గణేష్, లీల ప్రసాద్, గౌరీ శంకర్, వెంకట్, పారయ్య, కృష్ణారావు, గడ్డియ్య, జల్లు రాము, రమేష్ పట్నాయక్, చంద్రమౌళి, వైకుంఠరావు, సతీష్ కుమార్, రాజారావు, కామరాజు, సీతరాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వాలు ప్రోత్సాహం

### 3 లక్షల రూపాయల వరకు రుణ సదుపాయం రాయితీపై రుణాలు అందజేత..కోఆర్డినేటర్ ఎస్ సాగర్



**గరుగుబిల్లి, మార్చి 8, మేజర్ న్యూస్ :** చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు, ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పాటు అందించడం జరుగుతుందని ఎం ఎస్ ఎం ఈ కోఆర్డినేటర్ ఎస్.సాగర్ తెలిపారు. మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయశీలో కాళ్ళ జగపతి ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఎస్ఎంఈ కోఆర్డినేటర్ సాగర్ మాట్లాడుతూ చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసు కునే యువ పారిశ్రామికవేత్తలకు కేంద్ర ప్రభుత్వం జెడ్ (జీరో ఎఫెక్ట్, జీరో డిఫెక్ట్) సర్టిఫికెట్ ఉచితంగా జారీ చేయడం జరుగుతుందని చెప్పారు.అలాగే పారిశ్రామిక వేత్త లుగా ముందుకు వచ్చే యువతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 3లక్షల రూపాయల వరకు రుణ సదుపా యం కల్పించడంతోపాటు రాయితీ లను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమం లో పార్వతీపురం మన్యం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కే గౌరీశ్వరరావు ,ఉపాధ్యక్షులు ఏ శ్రీనివాస్, పార్వతిపురం మన్యం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు చింతాడ తవిటాచారి, మండల అధ్యక్షులు భోగి శంకర రావు, కృష్ణ, కిర్నంపల్లి తిరుపతి, అజ్జరాపు కాశీవిశ్వేశ్వరరావు, చిన్నతరహా పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ మన్యం జిల్లా అధ్యక్షులుగా సరవరపు రామారావు ఎంపిక



**సీతానగరం మార్చి 8 (మేజర్ న్యూస్) :** షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల జాతుల ప్రత్యేక హక్కుల కోసం రాజ్యాంగం లోనే ఏర్పాటు చేసిన చట్టాలను పరిరక్షించుకోవాలని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కొప్పాల రఘు అన్నారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ మన్యం జిల్లా నూతన కమిటీ అధ్యక్షులుగా సరవరపు రామా రావుని ఎంపిక చేసినట్లు అధికారిక ప్రకటన జారీ చేయడమైనది తెలియజేశారు. అనంతరం సరవరపు రామారావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ మన్యం జిల్లా అధ్యక్షులుగా ఎంపిక కావడం ఆనందించదగ్గ విషయమని నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని జిల్లాలో ఉన్న ఎస్సీ,ఎస్టీ వర్గాల ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేయుటకు తనవంతు నిస్వార్ధంగా పనిచేస్తూ జిల్లా వ్యాప్తంగా కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

## మహాత్మా జ్యోతి భా పూలే స్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**లక్క వరపు కోట, మార్చి 8 (మేజర్ న్యూస్) :** మండలంలోని జమ్మదేవి పేట గ్రామ కేంద్రం గా నడప బడుతున్న మహాత్మా జ్యోతి భా పూలే బిసి బాలికల పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ యూ.విజయ్ కుమార్ పాత్రో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా 10 వ తరగతి విద్యార్థుల ఫేర్ వెల్ పార్టీ కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా బొబ్బిలి ఏపిఆర్ స్కూల్ తెలుగు పిజిటీ మోహన్ రావు పాల్గొని మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పదవ తరగతి విద్యార్థినిల భవిష్యత్తుకి సంబందించిన పలు సూచనలు సలహాలు అందించారు చదువు యొక్క ప్రాముఖ్యత మహిళ చదువు కుంటే సమాజం కి కుటుంబంకి కలిగే మేలు ను వివరించారు బాగా చదువు కుని ఉన్నత స్థానంలో నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మదర్ తెరిసా సంఘ సభ్యులు ఆధ్వర్యంలో మహిళలకు ఘన సత్కారం





**పార్వతీపురం రూరల్ మార్చి 8 (మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లాలో చర్చి వీధిలో గల డి.వి.యం. ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న భవిత సెంటర్లో ఐఇఆర్‌టిలుగా పనిచేస్తున్నటువంటి మహిళలకు శ్రీ మదర్ తెరెసా సేవా సంఘం తరపున మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా గౌరవించడం జరిగింది. ముఖ్యఅతిథిగా మదర్ తెరెసా స్థాపకులు అధ్యక్షులు డా.మంచిపల్లి శ్రీరామమూర్తి మాస్టారు . ఏపీ ఎన్ జి జి ఓ జిల్లా అధ్యక్షులు కిషోర్. భవిత కోఆర్డినేటర్. భానుమూర్తి పాల్గొ నీ మహిళలను పిలిచి గౌరవంగా సాలువలతో సన్మానించి. భవిత సెంటర్లో విద్యార్థులకు సంబంధించిన ఇంగ్లీషు ఫ్లకార్డులను. అందించడం జరిగింది. ఈ మేరకు అధ్యక్షులు మంచి పల్లి శ్రీరామ్ మూర్తి మాస్టర్ మాట్లాడుతూ భవిత సెంటర్ ప్రత్యేక అవసరాల పిల్లలకు ఐఇఆర్టీలు ఉపాధ్యాయులు ఎంతగానో కష్టపడి వాళ్ళకి చదువుతోపాటు వాళ్ల ఆలనా పాలన వాళ్ళే దగ్గరుండి చూసుకోవడమే కాక పిల్లలకి అవసరమైన అన్ని పనులను తమ సొంత పిల్లలకు చూసుకున్నట్లు చాలా జాగ్రత్తగా చూసుకుంటారు ప్రత్యేక అవసరమైన పిల్లలకు మనం మన పిల్లలకు ఎంత అవసరమో అంతకన్నా వీళ్లు ఆ పిల్లలకు అంత అవసరం గా చెప్పుకొచ్చారు మీరు చేసిన ఈ పని జీతం కైనా చాలా ఇష్టముగా కష్టపడి చేస్తారు వీరిని గౌరవించి ఇలా సన్మానించడం నాకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మదర్ తెరిసా అధ్యక్షుడు నాని బాబు ఇలాంటి మంచి పనికి నన్ను ఆహ్వానించినందుకు నానికి కృతజ్ఞతలు తెలుపుతూ మీకు ఇకపై ఎటువంటి అవసరం ఉన్న నాకు తెలియపరచాలి అని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాల పోటీలలో జిల్లా స్థాయి బహుమతుల పొందేలా తీర్చి దిద్దిన వీరి కృషి గొప్పది. ఇక్కడ విద్యార్థులు పదవ తరగతి కూడా పాస్ అయ్యి శారీరకంగా మానసికంగా పరిణితి చెందుతున్నారు. పార్వతీపురం పాలకొండ మక్కువ చింతాడ బలిజిపేట మండలాల నుండి అందరు ఐఇఆర్టీలు.ఏపీ. ఎన్జీవో జిల్లా టౌన్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు టౌన్ హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి ఆర్థికంగా ఈ కార్యక్రమా నికి చేశారు. కార్యక్రమానికి. మదర్ తెరెసా జనరల్ సెక్రెటరీ. గోవింద మాస్టర్ సెక్రెటరీ. జి.ఇందు కుమార్ బ్యాంకు క్యాషియర్. జాయింట్ సెక్రెటరీ కే కిరణ్ కుమార్ కోలా వరప్రసాద్. సత్యానంద్ మురళి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

– కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి – మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి







**గరుగుబిల్లి, మార్చి 8, మేజర్ న్యూస్ :** మహిళల అభివృద్ధితోపాటు సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు.ఐసిడిఎస్ అధికారుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిం చిన అంతర్జాతీయ మహిళా దినో త్సవం వేడుకల్లో ముఖ్యఅతిథిగా కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కార్యక్రమమును ప్రారం భించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కురుపాం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరిని గుమ్మల క్ష్మీపురం సిడిపిఓ కేతిరెడ్డి విజయ గౌరి, కురుపాం సిడిపిఓ జి.రజనీదుర్గ, కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణ కుమారి సూపర్వైజర్ లు ఎన్ని రమాదేవి,బంగారమ్మ, రౌతు లక్ష్మి, నల్ల గౌరమ్మ, ఈశ్వరమ్మ, జానకి, వి.రమణమ్మ తదితరులు ఘనంగా సత్కరించారు.అనంతరం జరిగిన సమావేశంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ మహిళలు విద్యతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు.మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత స్థానాల్లో నిలవాలన్నారు. ప్రభుత్వ పరంగా మహిళలు అభివృద్ధికి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరిని రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) తదితరులు ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో కురుపాం ఏ ఎం సి చైర్మన్ కద్రక కళావతి, ట్రైకార్ బోర్డు డైరెక్టర్ పువ్వల లావణ్య,నియోజక మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, ఆరిక జానకి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో చదవడం మా కిష్టం

**– గ్రంథాలయంలో విద్యార్థులకు ఆటల పోటీలు**
**– గ్రంథాలయ నిర్వాహకులు నల్ల మధుసూదనరావు**



**గరుగుబిల్లి, మార్చి 8 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని శాఖా గ్రంధాల యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా చదవడం మాకిష్టం కార్యక్రమంతో పాటు విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. అనంతరం శాఖా గ్రంధా లయం నిర్వాహకులు నల్ల మధు సూదనరావు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విద్యా ర్థులకు ఉపయోగపడే పలురకాల పుస్తకాలు ఉన్నాయని వీటిని చదువుకోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గ్రంథా లయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వ హిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యా ర్థులకు ఆటలపోటీలు తోపాటు చదువుపై ఆసక్తి కలిగిం చేలా పలు కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగిందన్నారు. చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని గ్రంథాలయ నిర్వాహకులు మధు సూదనరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## రావివలసలో మహిళలకు ఘన సన్మానం

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఘన సత్కారం**
**చౌక్కాపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సన్మానం**



**గరుగుబిల్లి, మార్చి 8 (మేజర్ న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని రావివలస గ్రామంలో ఆదివారం ఉత్తమ మహిళలను ఘనంగా సన్మానించారు.అంతర్జా తీయ మహిళా దినోత్సవం సందర్భంగా రావివలస గ్రామంలో ఉత్తమ మహిళలకు సన్మాన కార్యక్రమము ను గ్రామానికి చెందిన చౌక్కాపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఎంపిక చేసిన 15 మంది ఉత్తమ మహిళలకు చౌక్కాపు శ్రీని వాసరావు,గుంట్రెడ్డి సత్యనారాయ ణ మాస్టారు తదితరులు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏపీలో విద్యార్థులకు వారంలో రెండ్రోజులు ఎగ్ ఫ్రైడ్ రైస్

### - నోరూరించే మెనూ ఇదే




**హుకుంపేట, మార్చి 8, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందించే పోష కాహార పంపిణిలో కీలక మార్పులు చేసింది. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు మరింత పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలని నిర్ణయం తీసుకుంది.. పోషకాహార నిపుణుల కమిటీ సూచనల మేరకు.. ఇకపై పిల్లలకు పులిహోర స్థానంలో ఎగ్ ఫ్రైడ్ రైస్ అందించనున్నారు. ప్రస్తుతం అంగన్వాడీలలో వారానికి రెండురోజులు పులిహోర పిల్లలకు అందిస్తున్నారు. తాజాగా పులిహోర బదులుగా ఎగ్ ఫ్రైడ్ రైస్ ఇవ్వనున్నారు.అంతేకాదు అంగన్వాడీ కేంద్రాల్లో అదేరోజుల్లో అల్పాహారంగా ఉడికించిన శనగలు కూడా ఇస్తారు. ఈ మేరకు ప్రభుత్వం పోషకాహార పంపిణికి సంబందించి మార్పులపై ఉత్తర్వులు జారిచేసింది. అంతేకాదు బాలామృతం పంపిణిలో కూడా మార్పులు చేశారు. మొన్నటి వరకు 7నెలల నుంచి 36నెలల మధ్య పిల్లలందరికి ఒకే తరహాలో బాలామృతాన్ని (పోషకాహార పౌడర్ )అందజేస్తున్నారు. అయితే ఇకపై బాలామృతాన్ని వయసుల వారీగా మార్పులు చేశారు.. రెండు రకాలుగా విభజించారు. 7నెలల నుంచి 12నెలల పిల్లలకు జూనియర్ బాలామృతం అందిస్తారు. అలాగే 13నెలల నుంచి 36నెలలవారికి సీనియర్ బాలామృతం అందజేస్తారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం కొత్త విధానానికి తగిన విధంగా టెండర్లు పిలిచేందుకు మహిళా సంక్షేమశాఖ అధికారులకు అనుమతినిచ్చింది.

## గంటా చేతులు మీదగా 5 లక్షల రూపాయలు చెక్ పంపిణీ



**పద్మనాభం, మార్చి 08, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం పొట్నూరు గ్రామానికి చెందిన పల్లా పెంటయ్య కుమారుడు పల్లా పరదేశి 2025 ఫిబ్రవరి ఏడో తారీఖున చిన్నాపురం సమీపంలో సారిక వారి కల్లాల వద్ద బస్సు ప్రమాదానికి గురై చనిపోవడం జరిగినది. ఆయన 2024 - 2025 గాను టిడిపి పార్టీ తరపున సభ్యత్వం పొంది ఉండటం వలన 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ డబ్బులు పల్లా పరదేశి కుటుంబ సభ్యులకు అందినవి. పరదేశి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును సందర్భంగా కలవడం జరిగినది. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు పార్టీ తరపున మేము ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని ఎవరైనా దురదృష్టవశాత్తు ప్రమాదంలో మరణించినట్లయితే వారి కుటుంబ సభ్యులకు టిడిపి పార్టీ సభ్యత్వం పొందినట్లయితే వారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ఇన్చార్జ్ చిక్కాల విజయబాబు, పద్మనాభం మండల ఒకటవ క్లస్టర్ ఇంచార్జ్ మజ్జి నందీశ్వరరావు, తదితరులు హాజరయ్యారు.

## గన్నెల బాలికల ఆశ్రమోన్నత పాఠశాల తనిఖీ



**అరకులోయ, మార్చి 8, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని గన్నెల ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే రేగం.మత్స్య లింగం ఆదివారం తనిఖీ చేశారు.మండల కేంద్రం అరకులోయకు సుమారు12 కిలోమీటర్ల దూరంలో గల పరిధిలో గల గన్నెల ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమాన్నత పాఠశాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఎమ్మెల్యే ఆకస్మికంగా సందర్శించారు. బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల పనితీరుపై ఎమ్మెల్యే ఆరా తీసి పాఠశాలలోని ఉపాధ్యాయుల విద్యా బోధనపై అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నిల్వ ఉన్న నిత్యవసర సరుకులను, నిత్యవసర వస్తువులు నిల్వచేసిన గదులను,వంట గదులను పరిశీలించి పలు సూచనలు చేశారు,భోజన నాణ్యతపై విద్యార్థులను ఆయన అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న గిరిజన బాలికలకు విద్యాపరంగా గానీ,మౌలిక వసతుల కల్పన విషయంలో గాని ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని పాఠశాల సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు.అనంతరం గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాల రికార్డులను ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో అరకులోయ మండల జెడ్పీటీసీ శెట్టి.రోషిణి భర్త,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కమ్మిడి అశోక్,వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు స్వాభి. రామ్మూర్తి,వైసీపీ మండల పార్టీ ఉపాధ్యక్షుడు పల్టాసింగి. విజయ్ కుమార్,వైసిపి నాయకుడు నరసింహమూర్తి. పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కార్మికులకు ఘన సన్మానం



**విశాఖపట్నం, మార్చి 8, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కైలాసగిరి, తొట్లకొండ, టెన్నేటిపార్క్, హెల్త్ అరీనా వీఎంఆర్డీఏ పార్క్, సెంట్రల్ పార్క్ తదితర ఉద్యానవనాలలో పనిచేస్తున్న మహిళా కార్మికులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించిన చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిమనిషి జీవితంలో ప్రతినిత్యం తల్లిగా, చెల్లిగా, అక్కగా, భార్యగా ప్రతి మహిళ ఒక విశిష్టమైన స్థానం కలిగి ఉంటుందని, మరీ ప్రత్యేకంగా అదే మహిళ ఉద్యోగస్తురాలైతే నిత్యం ఎన్నో కష్ట, నష్టాలకు ఎదురొడ్డుతూ తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నారు. మన పార్కులు ఇంత శుభ్రంగా, పచ్చదనంతో ఉన్నాయంటే ముఖ్య కారణం మీరేనని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అటువంటి మహిళామణులను ఈ రోజు సత్కరించుకోవడమన్నది చాలా గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ ధరల పెంపుపై మహిళల నిరసన



**అరకులోయ, మార్చి 8, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచడం పట్ల గిరిజన మహిళలు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజే గ్యాస్ ధరలు పెంచి గృహిణులపై పెను భారం మోపడాన్ని నివసిస్తూ గిరిజన మహిళలు ఆందోళన చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఆకస్మాత్తుగా నరేంద్ర మోడీ గ్యాస్ ధరలను పెంచి మహిళల నడ్డి విరిచడం తగదని ఆందోళన కారులు విమర్శించారు.పెరిగిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ బొండం పంచాయతీ జయంతివలస గ్రామంలో గ్యాస్ సిలిండర్ల ప్రదర్శనతో గిరిజన గృహిణిలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నాయకురాలు వి.వి.జయ ఆధ్వర్యంలో మహిళలు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేశారు.దేశ విదేశాల్లో మహిళల హక్కులు,చట్టాల సంరక్షణ పై యావత్తు నారి శక్తి మహిళా దినోత్సవం జరుపుకుంటున్న తరుణంలో కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ నాయకత్వాన గల బిజెపి ప్రభుత్వం ఒక గ్యాస్ బండపై అమాంతంగా 60 రూపాయలు పెంచడం అత్యంత దారుణమని ఆందోళన కారులైన గిరిజన మహిళలు పేర్కొన్నారు. ఒకవైపు నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతుంటే ఆ వస్తువుల ధరలు తగ్గించకపోగా, మానవుల జీవనంలో నిత్యవసరంగా మారిన గ్యాస్ ధరలను పెంచడం ఎంతవరకు సమంజసంమని,ఇదేనా మహిళా సాధికారత అని మహిళా సంఘం నిర్వాహకులు,గిరిజన మహిళలు సూటిగా ప్రశ్నించారు.ఇప్పటికే గిరిజన ప్రాంతంలో రకరకాల ఏజెన్సీలు పొంతన లేని ధరలతో గ్యాస్ సిలిండర్లు విక్రయిస్తున్నారని,ఒక ఏజెన్సీ ఒక సిలిండర్ కు 900 రూపాయలు తీసుకుంటే, మరొక ఏజెన్సీ 950 రూపాయలు,ఇంకొక ఏజెన్సీ 1,050 రూపాయల చొప్పున విక్రయిస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన వినియోగదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని గృహిణిలు, గిరిజన మహిళా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల నాయకులు కె.శశికళ పద్మ,తుల, గిరిజన మహిళ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య పరమేశ్వరరావు టిఈఏ టి కోఆర్డినేటర్ గా నామినేటెడ్



**విశాఖఎడ్యుకేషన్, మార్చి 8, మేజర్‌న్యూస్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు కొండపల్లి పరమేశ్వరరావు ఇండియన్ ఎకానమిస్ట్స్ అసోసియేషన్ ట్రస్ట్ (లక్నో) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ గా నామినేట్ చేసారు. ఈ అసోసియేషన్ సమావేశం మార్చి 17,18, 2026 న కె.ఎస్. సాకేట్ పీజీ కాలేజీ అయోధ్య లో జరగనున్నది. ఈ జాతీయసదస్సులో భారత ఆర్థిక వ్యవస్థ ఏ 2047 భారతదేశ వృద్ధి మూలాలను గురించి విశ్లేషించ నున్నారు. ఆచార్య ఎం.కోటేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక అసోసియేషన్ కార్యదర్శి ఆచార్య టీ.ఎల్. ఎన్. స్వామి, డైరెక్టర్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ హైదరాబాద్ ఇతర ఆర్థిక ఆచార్యులు ఆచార్య పరమేశ్వరరావును అభినందించారు.

# మహిళల ఆరోగ్యం పై అవగాహన పెంపొందించాలి

**– మెడికవర్ వైద్య నిపుణులు**




**ఆరిలోవ, మార్చి 8, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ విశాఖపట్నం ఆధ్వర్యంలో "పర్పుల్ రైడ్" అనే ప్రత్యేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లైఫ్ ఇన్‌ఫ్రా, ఆర్‌ఎస్‌ఏ మోటార్ పార్క్ సంస్థల సహకారంతో నిర్వహించారు. ఈ ర్యాలీలో 300 మందికి పైగా మహిళలు, రైడర్లు, వాలంటీర్లు, విద్యార్థులు మరియు సామాజిక సంస్థల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ర్యాలీ మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఆరిలోవ నుండి ప్రారంభమై అడవివరం వరకు కొనసాగింది. ప్రధాన లక్ష్యంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం సిటీ పోలీస్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి. మేరీ ప్రసాంతి హాజరై మహిళల కోసం 10 వేల విలువైన కూపన్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డా. రవికిరణ్ తో పాటు మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ వైద్యులు డా. సాహిత్య, డా. లలిత స్వర్ణ, డా. రమావత్ దేవ్, డా. కార్తీక్ చంద్ర వల్లమ్, డా. విద్య సాగర్ పాల్గొని మహిళల ఆరోగ్యం, క్యాన్సర్ నివారణ మరియు ముందస్తు స్క్రీనింగ్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్లాటిపస్ ఫౌండేషన్ విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న ఒక మెరైన్ కన్సర్వేషన్ ఎన్ జి ఓ సమాజ సంక్షేమం, మహిళలు తమ ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా తీసుకొని నియమిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని నిర్వాహకులు సూచించారు.



**అక్కయ్యపాలెం, మార్చి 8, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వెంకట్ లక్ష్మి ఆధ్వర్యంలో జో న్ వన్ లో ఉండే ఆరు జిల్లాల మహిళా ఉద్యోగుల తో విశాఖపట్నం ముడసరిలోవ పార్కులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళలకు వివిధ రకాల గేమ్స్ ఆడించి బహుమతులు అందజేయడం జరిగింది రాబోయే రోజుల్లో వైద్య ఆరోగ్య శాఖకు మహిళలే బలమని అందరూ నిబద్ధతతో పనిచేసే కోర్కెలు సాధించుకోవాలని అసోసియేషన్ స్లోగన్ అయినా బాధ్యతగా పనిచేయండి హక్కుల కోసం పోరాడండి అనే నినాదము వెంకటలక్ష్మి గారు అందరికీ పిలుపు ఇచ్చారు వైద్యారోగ్య శాఖలో మహిళా ఉద్యోగులు ముఖ్యంగా ాచీవీ లు ఎదుర్కొంటున్న సమస్యల మీద అలుపెరగని పోరాటం చేస్తామని అందరూ సంఘటితంగా ఉండాలని మహిళా శక్తిని నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం చివరిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసాచార్యులు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసి వారి డిమాండ్ల పట్ల చిత్తశుద్ధిగా పనిచేస్తాము అని తెలియజేసి బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి సుమారు 200 మంది వైద్య ఆరోగ్య శాఖ మహిళా ఉద్యోగులు హాజరయ్యారు.

## జిల్లా ఉత్తమ మహిళ అవార్డు అందుకున్న లెంక గౌతమి



**ఆనందపురం, మార్చి 8, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డిఆర్డిఓ వెలుగు ఆధ్వర్యంలో పీఎంఈజీపీ పథకం ద్వారా లోన్ తీసుకొని వ్యాపారంలో అభివృద్ధి సాధించినందుకు ఆనందపురం మండలం శొంఠ్యాం గ్రామానికి చెందిన లెంక గౌతమి జిల్లాలో ఉత్తమ మహిళగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విశాఖలో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ హరేందిర్ ప్రసాద్ చేతుల మీదుగా ఆమె అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా గౌతమి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన లోన్‌తో తన వ్యాపారం అభివృద్ధి చెందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## సత్తా చాటిన పద్మనాభం కేజీబీవీ విద్యార్థిని

**– సిపి చేతుల మీదుగా బహుమతి ప్రధానం**



**పద్మనాభం, మార్చి 08, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా విశాఖపట్నం సిటీ పోలీస్ ఆధ్వర్యంలో పలు ఆటలు పోటీలు నిర్వహించినట్లు కేజీబీవీ ప్రిన్సిపల్ గ్రేస్ లిల్లీ తెలియజేశారు. ఈ పోటీల్లో పద్మనాభం కేజీబీవీ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని భువనేశ్వరి డిబేట్ పోటీలలో జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించినట్లు తెలియజేశారు. విశాఖపట్నం జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, డిసిపి మణికంఠ చందోలు, డిసిపి–2 మేరీ ప్రశాంతి లు చేతుల మీదగా బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా డిఇఓ ప్రేమ్ కుమార్, ఏపీసి చంద్రశేఖర్, జి సి డి ఓ శ్రీదేవి లు భువనేశ్వరి ని అభినందించారు.

# రౌడీలకు పోలీసులు కౌన్సెలింగ్ ..!

**- సత్ప్రవర్తనతో మెలగాలి - యాక్టివ్ అయితే పిడియక్ట్ తప్పదు**

**- హద్దు మీరితే ఉపేక్షించేది లేదు - క్రమశిక్షణతో నడవడిక**

**మార్చుకోవాలి : సీపీ శంఖబత్రబాగ్చి**

**(క్రైం బ్యూరో : మేజర్‌న్యూస్)**





విశాఖ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి స్పష్టం చేశారు.రౌడీషీటర్లకు నిర్వహించిన ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమంలో రౌడీలకు హెచ్చరికలు జారీ చేశారు . ప్రజలకు భయం కలిగించే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యలనైనా కఠినంగా అణిచివేస్తామని తెలిపారు.సీపీ ఆదేశాల మేరకు నగరంలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న రౌడీషీటర్లను పిలిపించి, సంబంధిత అధికారుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, "గతంలో జరిగిన తప్పిదాలను మర్చిపోండి. ఇకపై సత్ప్రవర్తనతో జీవించండి. సమాజానికి మేలు చేసే విధంగా ప్రవర్తించండి. ఎవరైనా మళ్లీ నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు. ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన పక్షంలో నిర్బంధ చట్టాల కింద కేసులు నమోదు చేయడమే కాకుండా, అవసరమైతే పీడీ చట్టం అమలు చేయడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. నగరంలో గూండాగిరి, బెదిరింపులు, అక్రమ వసూళ్లు, గొడవలు వంటి చర్యలు సహించబోమని తేల్చిచెప్పారు. ప్రతి రౌడీషీటర్ కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నామని, పోలీస్ స్టేషన్ల స్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకునేలా అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు పేర్కొన్నారు. సమాజంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని సీపీ పేర్కొన్నారు. యువత తప్పుదోవ పట్టకుండా కుటుంబ సభ్యులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రౌడీషీటర్లకు ఇది చివరి హెచ్చరికగా భావించాలని, భవిష్యత్తులో నిబంధనలు అతిక్రమిస్తే చట్టం తన పని చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం ద్వారా నేరప్రవృత్తులకు అడ్డుకట్ట వేయడం, ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడం లక్ష్యమని అధికారులు తెలిపారు. నగరంలో శాంతి, భద్రతల పరిరక్షణకు పోలీసులు కట్టుబడి ఉన్నారని మరోసారి స్పష్టం చేశారు.

## వైసిపి జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన పైల



**పరవాడ, మార్చ్ 8, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా వై.సి.పి పార్టీ కార్యాలయంలో . నూతనంగా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గా నియమితులైన బొడ్డేడ ప్రసాద్ ని కార్యాలయంలో వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల మరియు పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలికులు పైల శ్రీనివాసరావు సాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గండి రవి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల ఉప అధ్యక్షులు పైల సత్యనారాయణ (బొబ్బిలి), భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, మండల యువజన విభాగం అధ్యక్షులు బండారు శ్రవణ్, ప్రచార కమిటీ సభ్యులు పల్లా గోవింద్, మండల కార్యదర్శి గండి సూరిబాబు, బోండా సతీష్, వై.సి.పి నాయకులు పైల అప్పల నాయుడు, కావలి వాసు, సోము నాయుడు,ఉమ మహేశ్వరి, ఆశ , తదితరులు పాల్గొన్నారు.

## గ్లాకోమా కంటి వ్యాధి గురించి ఎల్ వీపీఈఐ అవగాహన ర్యాలీ



**విశాఖపట్నం, మార్చి 08, మేజర్‌న్యూస్:** ప్రపంచ గ్లాకోమా వారోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో రామకృష్ణ బీచ్ కాళీమాత ఆలయం నుండి బీచ్ రోడ్ లోని వైఎంసీఏ వరకు గ్లాకోమా అవగాహన నడకను ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య శాల (ఎల్ వీ పీ ఈ ఐ) నిర్వహించినది. ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది పాల్గొన్నారు. పిన్నలను పెద్దలను ఇరువురిని రహస్యంగా ప్రభావితం చేసే కంటి వ్యాధి గ్లాకోమాపై అందరికి అవగాహన కలిగించుటకు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ (ఎల్ వీపీఈఐ) తన నెట్‌వర్క్ హాస్పటల్స్ పరిధిలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల డాక్టర్ జిఎంఆర్ వరలక్ష్మీ ప్రాంగణం క్యాంపస్ వైద్యులు, గ్లాకోమా కన్సల్టెంట్ డాక్టర్ శివాని కొడాలి చెప్పారు.

# సమాజ ప్రగతిలో మహిళల పాత్ర కీలకం



**నరసన్నపేట మార్చి 8 మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నరసన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. మహిళలు కుటుంబాన్ని మాత్రమే కాకుండా సమాజాన్ని ముందుకు నడిపించే శక్తిగా నిలుస్తున్నారని అన్నారు. నేటి కాలంలో మహిళలు విద్య, వైద్యం, వ్యాపారం, ఉద్యోగాలు, రాజకీయాలు వంటి అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. మహిళలు స్వయం సమృద్ధిగా ఎదగడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, మహిళలు వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా, సామాజికంగా మరింత బలపడాలని సూచించారు. నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన మాట్లాడుతూ మహిళలు సమాజానికి ప్రేరణగా నిలుస్తున్నారని తెలిపారు. కుటుంబ బాధ్యతలతో పాటు సమాజ అభివృద్ధిలో కూడా మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య రంగంలో పని చేసే మహిళలు గ్రామాల పరిశుభ్రతకు ఎంతో కృషి చేస్తున్నారని, వారి సేవలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్య సేవలు అందిస్తున్న మహిళా కార్మికులను ఘనంగా సన్మానించారు. వారికి శాలువాలు కప్పి, ప్రశంసా పత్రాలు అందజేసి వారి సేవలను కొనియాడారు. మహిళలు తమ సమస్యలు, అభిప్రాయాలను నాయకులతో పంచుకుంటూ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, పిఎసిఎస్ చైర్మన్లు,వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్లు,డైరెక్టర్లు ,సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, నాలుగు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు మరియు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రవీంద్ర భారతి లో ఘనంగా వీడ్కోలు వేడుక



**నరసన్నపేట మార్చి 8 మేజర్ న్యూస్** : నరసన్నపేట రవీంద్ర భారతి పాఠశాలలో వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ చదువును పూర్తి చేసుకొని తోటి విద్యార్థులకు టీచర్లకు విద్యాసంస్థకు వీడ్కోలు చెప్పాల్సి వస్తుంది. ఈ సందర్భాన్ని ప్రతి విద్యార్థి ఎదుర్కోక తప్పదు. ఈ యొక్క వేడుక చాలా ఉద్వేగ భరితంగా సాగుతుంది. ఎందుకంటే విద్యార్థులకు ఆ విద్యా సంస్థతో టీచర్లతో, ఉపాధ్యాయులతో, ఒక అనుబంధం ఏర్పడుతుంది. ఆ మధురమైన జ్ఞాపకాలు నింపుకొని బయటకి అడుగుపెడుతున్న వారికి మిగిలిన విద్యార్థులు వీడ్కోలు చెప్పడం జరుగుతుంటుంది. వీడ్కోలు చెప్పడం అంటే సంతోషం, బాధల మిశ్రమ సందర్భం అని చెప్పుకోవాలి. ఒకే సమయంలో సంస్థను తమను విడిచి వెళ్ళిపోతున్నామని బాధ ,జీవితంలో ముందుకు సాగుతున్నామనే సంతోషం రెండు ఉద్వేగాలు కలుగుతాయి. ఇలాంటి సమయంలో చాలా హుందాగా ప్రభావవంతంగా ఉండాలి. భవిష్యత్తును ఆనందమయంగా మార్చుకునేందుకు చాలా శ్రమ పడాలి, కష్టపడాలి. విద్యార్థుల్లో ఉండే ప్రతిభకు మరింత పదును పెట్టాలి. భవిష్యత్తు అంటే భయపడాల్సిన విషయం కాదు. కానీ పాఠశాల అనుభవం విద్యార్థుల స్నేహం,ఉపాధ్యాయులు నేర్పినటువంటి విద్యా బోధన మీయొక్క భవిష్యత్తుకు అండగా నిలబడతాయి. ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఆత్మవిశ్వాసాన్ని నింపుకొని జీవితంలో ఎలాంటి సవాలు అయినా సులభంగా ఎదుర్కోగలటువంటి ప్రయత్నాన్ని ప్రతి ఒక్క విద్యార్థి సాధించాలి. మీరుఅందరు మంచి భవిష్యత్తును పొందాలని, పదవ తరగతి పరీక్షల్లో అద్భుతమైన ఫలితాలను సాధించాలని ఆశిస్తూ,ఆశీర్వ దిస్తున్నాను అని పాటశాలల చైర్మన్ ఎం.ఎస్. మణి అన్నారు. ఉపాధ్యాయులు నిజానికి ఎప్పుడూ కఠినంగా ఉండరు. కోపం లేనప్పుడు తమ ఔదార్యన్ని చూపిస్తూ మీ భవిష్యత్ కోసమే శ్రమిస్తారు అని నార్త్ ఆంధ్ర జోన్ జోనల్ ఇన్చార్జి ఎన్ .వెంకటేష్ అన్నారు. మా విధులను నిర్వర్తించేటప్పుడు మేము కొన్నిసార్లు కఠినంగా ఉన్నప్పటికీ, భవిష్యత్తులో వచ్చే అన్ని రకాల పరిస్థితులకు మిమ్మల్ని సిద్ధం చేయాలనే ఉద్దేశ్యంతోనే మేము అలా చేసామని,జీవితం ఎల్లప్పుడూ సజావుగా ఉండకపోవచ్చు; కాబట్టి మీరు సవాళ్లను మరియు వివాదాలను ఎలా అధిగమించాలో కూడా తెలుసుకోవాలి అని రవీంద్రభారతి పాఠశాలల సీ.జీ.యం.జీ ఆర్.వసంత అన్నారు. కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపల్ ధర్మాన వాసుదేవరావు,విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

# పిచ్చుకలను కాపాడుకుందాం




**ఆమదాలవలస, మార్చి 8, మేజర్ న్యూస్** :అంతరించుపోతున్న పిచ్చుకలను కాపాడుకోవడానికి నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సభ్యులు పూజారి హరిప్రసన్న కృషి చేస్తున్నారు. ఆమదాలవలస మండలం లొద్దలపేట గ్రామంలో మహిళల సహాయంతో పిచ్చుకలకు ఆహారం అందించడానికి వరికంకులను కట్టలుగా తయారు చేస్తున్నారు. వీటిని ఇంటి పెరడుకు కట్టే ప్రయత్నం చేస్తున్నారు. వేసవిలో పిచ్చుకలకు ఈ విధంగా ఆహారం అందిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నానని ఆయన అన్నారు. పిచ్చుకలతో పాటు అంతరించిపోతున్న అనేక జీవరాశులను సంరక్షించిననాడే జీవవైవిధ్యం సాధ్యమని పిలుపునిచ్చారు. ఈ మార్చి 20వ తేదీన ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని జరుపుకోవడంలో ఉద్దేశం కూడా పిచ్చుకలను కాపాడుకోవడమేనని తెలిపారు. వేసవిలో డాబాలపై పక్షుల కోసం నీటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. మట్టి పాత్రల్లో గ్రామంలోని రైతులు పూర్వ కాలంలో ఈ విధంగా వరికంకులను ఇంటి పెరడుకు వేలాడదీసేవారని గుర్తు చేస్తున్నారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం అందరికీ అందుబాటులో ఉన్నా ప్రకృతి సమతుల్యం కూడా చాలా అవసరమని అన్నారు. ఈయన 2002 సంవత్సరం నుంచి నేషనల్ గ్రీన్ కోర్ సభ్యులుగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం ద్వారా పర్యావరణ మిత్ర అవార్డు కూడా 2014 లో సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారి నుంచి అందుకోవడం విశేషం.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తమ్మినేని కుటుంబం



**ఆమదాలవలస, మార్చి 8, మేజర్ న్యూస్:**తిరుమల– తిరుపతిలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామిని ఆదివారం ఉదయం సుప్రభాత సేవలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత దర్శించుకున్నారు. రాష్ట్రంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలు నిరంతరం కొనసాగాలని కోరుతూ, మరిన్ని ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసేలా శ్రీవారి ఆశీస్సులు ఉండాలని దర్శించుకున్నట్లు ఈ సందర్భంగా తమ్మినేని చంద్రశేఖర్ తెలియజేశారు. కోరిన కోర్కెలు తీర్చే శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం ఎల్లప్పుడూ ఆమదాలవలస నియోజకవర్గంలో ఉంటూ అభివృద్ధికి చిరునామాగా నిలవాలని కోరినట్లు తెలియజేశారు. సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి నియోజకవర్గంలో ఉండాలని కోరుకున్నట్లు తెలియజేశారు.

## రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు



**ఆమదాలవలస, మార్చి 8, మేజర్ న్యూస్** ఆమదాలవలస నియోజకవర్గంలో రహదారుల నిర్మాణాలకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అయినట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ కార్యాలయము నుంచి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆమదాలవలస రైల్వే ఫ్లై ఓవర్ నుండి బూర్జ మండల సరిహద్దు వరకు ఉన్న సీఎస్పీ రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల రూపాయల నిధులు, ఎఫ్ సి ఐ గోదాం నుంచి రొట్ట వలస వరకు ఏబీ రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల రూపాయల నిధులు, రొట్ట వలస నుండి సరుబుజ్జిలి పోలీస్ స్టేషన్ వరకు రహదారి నిర్మాణానికి రూ. 50 లక్షలు నిధులు మంజూరైనట్లు వివరాలు వెల్లడించారు. ఈ నిధులతో రహదారుల నిర్మాణాలను సత్వరమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ రహదారు నిర్మాణాల వలన ఆమదాలవలస, బూర్జ, సరుబుజ్జిలి మండలాలను కలుపుతూ మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ మూడు రహదారుల నిర్మాణాలకు ప్రభుత్వం నుంచి రూ. 4.50 కోట్లు నిధులు మంజూరు కావడంపై హర్షం వ్యక్తం చేశారు.

## ఆత్మ విశ్వాసమే అసలు బలం

- సిటీఓ అసిస్టెంట్ కమిషనర్ రాణి మోహన్
- పద్మావతి కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవం



**నరసన్నపేట మార్చి 8 మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీటీఓ సహాయ కమీషనర్ రాణి మోహన్ మాట్లాడుతూ మహిళలు విద్య, ఉద్యోగం, నాయకత్వం వంటి అన్ని రంగాలలో ముందంజలో నిలుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు విద్య ఎంతో అవసరమని, అది వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచి సమాజంలో గౌరవాన్ని తీసుకువస్తుందని తెలిపారు. ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ వై ఝాన్సీ మాట్లాడుతూ మహిళలలో అపారమైన ప్రతిభ ఉందని ఆత్మవిశ్వాసం, కృషి, పట్టుదల ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్, సత్యవరం ఉన్నత పాఠశాల హెచ్ఎం వకుళ రత్నమాల , వ్యాపారవేత్త సునంద , సాయి రాణి అధ్యాపకులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలను సన్మానించిన ఎమ్మెల్యే ఎంజీఆర్



**మెలియాపుట్టి. మార్చి 8. మేజర్ న్యూస్:**మహిళల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే తన కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి, సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. మహిళల కోసం ప్రవేశపెట్టిన పలు ముఖ్య కార్యక్రమాలను ఆయన వివరించారు. రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి మహిళకు ఆర్థిక భద్రత కల్పించే పథకాలు, స్వయం ఉపాధి మహిళా సంఘాలకుఘూల కు ప్రోత్సాహం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం ప్రాధాన్యతగా అమలు చేస్తోందని తెలిపారు. అలాగే మహిళలకు సన్మానం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. పాతపట్నం నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో సత్యనారాయణ, అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, మహిళా ప్రతినిధులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ కు హర్షిత ఎంపిక



**ఆమదాలవలస, మార్చి 8, మేజర్ న్యూస్:**నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు ఇటీవల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొర్లకోట ఆధ్వర్యంలో జరిగిన పరీక్షల్లో 8వ తరగతి విద్యార్థిని అన్నెపు హర్షిత ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పాఠశాల పరిధి నుండి సుమారు 16 మంది విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు. ఆమదాలవలస మండలం చీమలవలస గ్రామానికి చెందిన హర్షిత కొర్లకోట పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది. ఈ పరీక్షకు పలువురు విద్యార్థులు హాజరైనప్పటికీ పోటీలో హర్షిత మాత్రమే నిలిచారు. ఈ పథకానికి ఎంపికైన వారికి ఏడాదికి 12000 రూపాయలు చొప్పున ఇంటర్మీడియట్ వరకు స్కాలర్షిప్ అందిస్తారని ప్రధానోపాధ్యాయులు వివరించారు. నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాల ర్షిప్( ఎన్.ఎం.ఎం.ఎస్) పథకానికి ఎంపిక అయినందుకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయుల బృందం అభినందలు తెలిపారు. ఈ పథకం ద్వారా ఆ విద్యార్థినికి ఆర్థిక సహాయం సంబంధిత పథకం ద్వారా అందుతుందని తెలిపారు.

# సమాజానికి స్త్రీలు ఆభరణాలు

**పలాస, మార్చి 8, మేజర్ న్యూస్:**సమాజానికి స్త్రీలు ఆభరణాలు వంటి వారు అని అట్టివారిని గౌరవించడం మన సాంప్రదాయం అని పలాస నియోజకవర్గ అభివృద్ధి అధికారి వినాయకం అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పలాస నియోజకవర్గ స్థాయిలో కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కళా ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో నైపుణ్యం కనబరచిన మహిళా మణులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అభివృద్ధి అధికారి వినాయకమ్ ఈడి ఎస్సీ కార్పొరేషన్,ఏ పి టి పి సి చైర్మన్ వజ్జ బాబురావు, గ్రంథాలయ చైర్మన్ పీరికట్ల విఠల్ రావు,పిఏసిఎస్ చైర్మన్ వంకల కూర్మారావు, ఏఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు,టంకాల రవిశంకర్ గుప్తా,దువ్వాడ శ్రీకాంత్,కాశీబుగ్గ సీఐ వై రామకృష్ణ,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు వసంత కుమార్,రమేష్ నాయుడు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు,ఏపీవోలు మరియు సివిఏపీ యూనిట్ సభ్యులు మరియు డ్వాక్రా



గ్రూపు సభ్యులు సిడిపిఓ మందస మరియు కాశీబుగ్గ పరిధి సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ స్పీకర్ తమ్మినేని కలిసిన పిన్నింటి



**ఆమదాలవలస, మార్చి 8, మేజర్ న్యూస్:**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం నియోజవర్గ పరిశీలకులుగా నియమితులైన పిన్నిశీటి సాయి కుమార్మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాశీ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమదాలవలసలో తమ్మినేని నివాసానికి ఆదివారం వచ్చి కలుసుకున్నారు. ఈ సందర్భంగా పిన్నింటి సాయి కుమార్ ను తమ్మినేని అభినందించారు. విధేయత, సిన్సియారిటి, సమర్థత గల సాయిని గుర్తించిన పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పదవి ఇచ్చి మంచి గుర్తింపు ఇచ్చారన్నారు. క్రియాశీలకంగా పనిచేసి, పార్టీకి, అధినేతకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని సీతారాంని సాలువతో పిన్నింటి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళాశాల మైదానంలో

## బిగ్ స్క్రీన్ క్రికెట్ సందడి



**నరసన్నపేట జనవరి 8 మేజర్ న్యూస్:**నరసన్నపేట జూనియర్ కళాశాల మైదానంలో వైఎంసిఏ ఆధ్వర్యంలో బిగ్ స్క్రీన్ ఏర్పాటు చేయడంతో క్రికెట్ క్రీడాకారుల సందడి వాతావరణాలకు ఉంది. ఆదివారం సాయంత్రం క్రికెట్ క్రీడాకారులు, అభిమానులు అధిక సంఖ్యలో కళాశాల మైదానానికి చేరుకుని ఇండియా న్యూజిలాండ్ వరల్డ్ కప్ ను వీక్షించారు. ఇండియా బ్యాటింగ్ స్పీడును చూసిన అభిమానులు కేరింతలతో ఉల్లాసాన్ని వ్యక్తం చేశారు. 16 ఓవర్ లో మూడు వికెట్లు కోల్పోయిన ఇండియా బ్యాటింగ్తో ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. అనంతరము హార్దిక్ తిలక్ బ్యాటింగ్ తో కొంత ఉపశమనం కలిగిన తర్వాత వీక్షకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. క్రికెట్ క్రీడాకారులకు, అభిమానులకు బిగ్ స్క్రీన్ అవకాశాన్ని కల్పించిన వైఎంసిఏ సెక్రెటరీ గొద్దు చిట్టిబాబుకు స్థానికుల, క్రికెట్ అభిమానులు కృతజ్ఞతలు తెలియజేశారు. అధ్యంతము క్రికెట్ ను అభిమానులు చూస్తున్నారు. క్రికెట్ సబ్ సెంటర్ క్రీడాకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 48 మద్యం బాటిల్ స్వాధీనం మహిళ అరెస్ట్



**మెలియాపుట్టి. మార్చి 8. మేజర్ న్యూస్:**మెలియాపుట్టి మండలం జాడుపల్లి గ్రామములో పోలీసులు ఆదివారం తనిఖీలు నిర్వహించారు. గ్రామంలో అన్నపూర్ణమ్మ అక్రమంగా మద్యం విక్రయిస్తుందని సమాచారంతో దాడి చేసి 48 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకొని ఆమెను అరెస్ట్ చేసినట్లు ఎస్సై మహమ్మద్ అమీర్ అలీ తెలిపారు. మద్యం రవాణా చేసిన అక్రమ అమ్మకాలు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఆలీ హెచ్చరించారు.

# కాంతం కుటుంబానికి ఆర్థిక చేయూత



**దేవరాపల్లి, మార్చి 8, మేజర్ న్యూస్ :** మండలంలోని కాశీపురం గ్రామానికి చెందిన బల్లంకి కాంతంకు ఇటీవలే కాలు విరిగిపోవడంతో విషయం తెలుసుకున్న కాశీపురం యువత ఆ కుటుంబానికి రూ.7,620 ఆర్థిక సాయం చేసి, ఆర్థిక చేయూతను అందించారు. ఈ విషయంపై గ్రామస్తులు ఆ యువతకు అభినందనలు తెలిపారు.

# బాలరత్న అవార్డులకు కోటబొమ్మాళి విద్యార్థినిలు ఎంపిక




**కోటబొమ్మాళి, మార్చి 8, మేజర్ న్యూస్:**కోటబొమ్మాళిలోని ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థినులు బాల రత్న అవార్డులకు ఎంపిక అయ్యారు. ఈ మేరకు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన నలుగురు విద్యార్థినులు, చిత్ర లేఖనంలో కేంద్ర మంత్రి నుండి బహుమతి అందుకున్న నందిగాం నవ్య ఎంసిఎ తరుపున ఈ అవార్డులకు ఎంపిక చేయడం జరిగింది. మణిపత్రుని క్రియేటివ్ అకాడమీ ఆధ్వర్యంలో ఉదయ భాస్కర్ ఉగాది పురస్కారాలు మరియు బాలరంజని అవార్డులు ప్రధానం చేశారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన విద్యార్థినులకు మెడలో కండువాలు వేసి అవార్డులు, జ్ఞాపికలు అందజేశారు. విశ్రాంత జిల్లా విద్యా శాఖాధికారి బలివాడ మల్లేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరు కాగా, ఏం సి ఎ ప్రధాన కార్యదర్శి డబ్బీరు గోవిందరావు, వ్యవస్థాపక అధ్యక్షులు మణిపత్రుని నాగేశ్వర రావు, అధ్యక్షులు భాగ్యలక్ష్మి ల చేతుల మీదుగా అవార్డుల ప్రధానం జరిగింది.

# మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి డాక్టర్ సువర్ణ




- నర్సీపట్నంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**నర్సీపట్నం మార్చి 8 మేజర్ న్యూస్** : డీఆర్డీఏ వెలుగు విభాగం ఆధ్వర్యంలో నర్సీపట్నం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. నర్సీపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ గారి సతీమణి, జూబ్లీహిల్స్ 'గో' ఆసుపత్రి సీఈఓ డాక్టర్ సువర్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సువర్ణ మాట్లాడుతూ.. ఒక ఇంట్లో మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. అందుకే మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల కూడా ఎంతో శ్రద్ధ వహించాలన్నారు. ప్రతిరోజూ ప్రొటీన్లు అధికంగా ఉండే పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవడానికి, విటమిన్ లోపాలు తలెత్తకుండా ఉండటానికి పాటించాల్సిన ఆహార నియమాలపై ఆమె మహిళలకు అవగాహన కల్పించారు. ఆర్థిక స్వావలంబనతో పాటు ఆరోగ్యపరమైన చైతన్యం ఉన్నప్పుడే మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధించగలుగుతారని, పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి భవిష్యత్ తరాలను ఉన్నత స్థాయిలో నిలపడంలో తల్లుల పాత్ర ఎంతో కీలకమని ఆమె ఉద్ఘాటించారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం కోసం వచ్చే మహిళలకు తన వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మహిళా నాయకులను, స్వయం సహాయక సంఘాల సభ్యులను, మహిళా ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో నర్సీపట్నం జెడ్పీటీసీ సుకల రమణమ్మ, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి లాలం శ్రీరంగస్వామి, మండల టీడీపీ అధ్యక్షులు సుకల అప్పలనాయుడు, మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణ, తాండవ ప్రాజెక్ట్




చైర్మన్ కరక సత్యనారాయణ, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ రాజాన సూర్యచంద్ర, నాతవరం టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, నాలుగు మండలాల ఎంపీడీవోలు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓలు, వెలుగు సిబ్బంది మరియు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే రద్దు చేయాలి



- దేవరాపల్లిలో సిపిఎం నిరసన

**దేవరాపల్లి, మార్చి 8, మేజర్ న్యూస్** : పెంచిన వంట గ్యాస్ సిలిండర్ల ధరలను తక్షణమే రద్దు చేయాలి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న, మండల కార్యదర్శి బిటి దొర డిమాండ్ చేశారు. ఆదివారం దేవరాపల్లి ఆర్ టి సి కాంప్లెక్స్ ఆవరణలో గ్యాస్ ధరలు పెంపు నిరసనగా ఆందోళన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడారు. గృహ వినియోగ సిలిండర్ పై రూ.60, వాణిజ్య సిలిండర్ పై రూ.115 అదనపు భారం వేయడం దుర్మార్గమన్నారు. నిత్యావసర వస్తువుల ధరలతో ఇప్పటికే సతమత మవుతున్న సాధారణ ప్రజల జీవితాలు గ్యాస్ ధరల పెంపుతో మరింత అతలాకుతలం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు . ఇరాన్ పై యుద్ధం ఆపేలా ప్రధాని మోడీ జోక్యం చేసుకోవాలన్నారు. అమెరికా, ఇజ్రాయిల్ అక్రమ యుద్ధం నిలిపివేసి, శాంతిని నెలకొల్పేలా చర్యలు తీసుకొని దేశ ప్రతిష్టను కాపాడాలన్నారు. అసంఘటిత కార్మికులు, రైతులు, కూలీలు స్వల్ప ఆదాయాలు కలిగిన వారు కొనుక్కునే వారు టిఫిన్, కూరలు తదితర ఆహార ధరలు కూడా విపరీతంగా పెరుగుతాయని తెలిపారు. అన్ని విధాలా ప్రజా జీవితాన్ని నష్ట పరిచే గ్యాస్ ధర పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసం హరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె. దేముడు, చిన్నబాబు, ఏ.అర్జున తదితరులు పాల్గొన్నారు.

# పని ఒత్తిడిలో 'గ్రామ పంచాయతీ అభివృద్ధి' అధికారులు!

### - ఈ నెలాఖరుకు వంద శాతం ఇంటిపన్నులు వసూలు లక్ష్యం - ఒత్తిడితో అనారోగ్యం పాలు



**అనకాపల్లి, మార్చి 8, మేజర్ న్యూస్:** పని ఒత్తిడితో గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారు. పేరుకే అధికారులు అయినప్పటికీ గ్రామాల్లో అన్ని రకాల పనులు వారే చేయాల్సి వస్తోంది. ఏ ఉద్యోగికైన జాబ్ చార్ట్ ఉంటుంది. పంచాయతీ రాజ్ శాఖలో విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ అధికారుల పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. నిద్రలేచిన దగ్గర నుంచి పడుకునే వరకు ఇంటి పన్ను వసూళ్ల లక్ష్యం పూర్తయిందా అంటూ పంచాయతీ అభివృద్ధి అధికారులకు తీవ్రమైన ఒత్తిడి పై అధికారుల నుంచి వస్తుంది. రోజువారి టార్గెట్లు పెట్టి పరుగులెత్తిస్తుండటంతో పంచాయతీ అభివృద్ధి అధికారులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. జిల్లా ఉన్నత అధికారులు, మండల స్థాయి అధికారుల నుంచి పంచాయతీ పన్నులు వసూళ్లపై ప్రతిరోజు గ్రూప్ కాల్స్, కాన్ఫరెన్సు నిర్వహిస్తుండడం, లక్ష్యాలను నిర్దేశించడంతో కార్యదర్శులకు ఊపిరి సలపడం లేదు. దీనికి తోడు గ్రామాల్లో సర్వేల ఒత్తిడి, వివిధ పనుల ఒత్తిడివల్ల కార్యదర్శులు ప్రజలకు సేవలు అందించలేక పోతున్నారు. మరోవైపు సచివాలయ సిబ్బంది పర్యవేక్షణ బాధ్యత కూడా పంచాయతీ అభివృద్ధి అధికారులదే కావడంతో సచివాలయాలకు వచ్చే ప్రజలు రోజులు తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫ్యామిలీ సర్వే, వాటర్ ట్యాప్ కనెక్షన్ సర్వే, హౌస్ హోల్డ్ సర్వే, ప్రతి ఇంటికి జియో టాగింగ్ సర్వే, ఎంఎస్ఎంఇ సర్వే, చిల్డ్రన్ విత్అవుట్ ఆధార్ సర్వే, పి-4 సర్వే, వర్క్ ఫ్రం హోం సర్వే, వీటితో పాటు పన్నుల వసూళ్లకు పంచాయతీ అభివృద్ధి అధికారులదే పర్యవేక్షణ కావడంతో పంచాయతీ అభివృద్ధి అధికారులకు తీవ్రమైనపని ఒత్తిడి కారణంగా ఉద్యోగం సంగతి ఏమో గాని జబ్బుల బారినపడుతున్నారు. మరోవైపు పెన్షన్లు పంపిణీ కూడా తోడాయే. ఒకదాని తర్వాత ఒకటి వరుసగా వస్తుండటంతో పంచాయతీ అభివృద్ధి అధికారులు తలలు పట్టుకుంటున్నారు. అన్ని సర్వేలకు నియమిత కాలవ్యవధి నిర్ణయించడం, ఉద్యోగులను ఒత్తిడికి గురి చేస్తోంది. అన్ని శాఖల సర్వేలూ ఒకేసారి కావడంతో తీవ్ర గందరగోళానికి గురికావాల్సి వస్తుందని పంచాయతీ అభివృద్ధి అధికారులు వాపోతున్నారు. ఈ సర్వేలు ఎందుకు ఉపయోగపడతాయో ప్రజలకు వివరించలేని పరిస్థితి ఉందని పంచాయతీ అభివృద్ధి అధికారులు అంటున్నారు. ఆయా సర్వేలు, పథకాల అమలు బాధ్యత వీరి తలపై మోపడంతో పని భారం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనుల ఒత్తిడితో ఇబ్బంది పడుతుంటే గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయని, దీంతో ఉద్యోగమంటేనే అసహనం కలిగే విధంగా పంచాయతీ అభివృద్ధి అధికారులు పరిస్థితి నెలకొంది. మార్చి 31 వరకు సమయం ఉన్నప్పటికీ వెంటనే ఇంటి పన్నులు వసూలు చేయాలని చెప్పడంతో ఒత్తిడికి లోనై అనారోగ్యాలు బారిన పడి ఆసుపత్రులు పాలవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమపై పని ఒత్తిడి తగ్గించాలని పంచాయతీ అభివృద్ధి అధికారులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ఇంటి పన్నులు వసూల్లో ఉద్యోగులు బిజీబిజీ



- ఆదివారం సైతం విధులకు హాజరు

**దేవరాపల్లి, మార్చి 8 మేజర్ న్యూస్** : మండలంలోని 27 పంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్నుల వసూళ్ల కోసం పంచాయతీ కార్యదర్శులు ఆదివారం సైతం విధులు నిర్వహించి, స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. పెండింగ్ పన్నుల్లో కనీసం 50 శాతం వసూలు చేయాలనే కమిషనర్ ఆదేశాల మేరకు కార్యదర్శులు,సచివాలయం సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పన్నులు వసూలు చేసే పనిలో నిమగ్నమయ్యారు.పంచాయతీ కార్యదర్శులతో పాటు ఇతర సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు, పారిశుద్ధ్య కార్మికులు కూడా వసూళ్ల కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లభించకపోవడంతో సిబ్బంది అవస్థలు పడుతున్నారు. పెండింగ్ పన్నుల వసూళ్ల లక్ష్యాలు ఉండటంతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరించి సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలని అధికారులు, సిబ్బంది కోరుతున్నారు.

## బంగారమ్మతల్లి నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



**దేవరాపల్లి, మార్చి 8, మేజర్ న్యూస్** : మండలంలోని ఎం.అలమండ గ్రామంలో గొర్లి వారి ఇంటి ఇలవేల్పు అయిన బంగారమ్మతల్లి నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం జరిగింది. తిమిరాం శ్రీఉమామహేశ్వర స్వామి ఆలయ అర్చకుడు పాకల కామేశ్వరరావు, విశ్వనాథం వేదమంత్రోచ్చరణల నడుమ ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఆలయ నిర్మాణం శరవేగంగా పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు.

# వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడిగా రాజు



**అచ్చుతాపురం, మార్చ్ 8 ,మేజర్‌న్యూస్** :మండల వైఎస్ఆర్సీపీ ఎస్సీ సెల్ విభాగం అచ్యుతాపురం మండల అధ్యక్షునిగా తట్టా రాజు అను నన్ను నియమించినట్లు పార్టీ కార్యాలయం నుండి నియామక ఉత్తర్వులు అందుకున్నాను. నాకు ఇంతటి అవకాశం కల్పించిన వైఎస్ఆర్సీపీ యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ కి, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డే ప్రసాద్ కి, మాజీ యలమంచిలి శాసన సభ్యులు కన్నబాబు రాజు కి, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అలాగే నాపై నమ్మకముంచి మండల ఎస్ సీ సెల్ అధ్యక్ష పదవికి సిఫార్సు చేసిన మండల నాయకులైన మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకర్రావు గారికి, ఎమ్పిపి కోన సంధ్య లచ్చున్నాయుడు గారికి, జెడ్పిటిసి లాలం రాము కి, కో-జెడ్పిటిసి నర్మాల కుమార్ కి, మండల వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు మారిశెట్టి సూర్యనారాయం గారికి, భీముని వెంకటేశ్వర్రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## శ్రీ కృష్ణుడు గుడి ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే



**విమాడుగుల మార్చ్ 8 ,మేజర్‌న్యూస్** :మండలం పోతనపూడి అగ్రహారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ కృష్ణుడు గుడి ప్రారంభోత్సవంలో మాడుగుల మాజీ శాసనసభ్యులు గౌరీ రామానాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి ప్రసాదం స్వీకరించి మధ్యాహ్నం భారీ అనుసమాధన కమిటీ వారు నిర్వహించారు కార్యక్రమంలో మండల నాయకులు కమిటీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# వైఆర్ఏం యూత్ సహాయం



**అచ్చుతాపురం మార్చ్ 8 మేజర్ న్యూస్**:రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు వై ఆర్ ఏం యూత్ సహాయంఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం లో గాయపడ్డ కుటుంబాలకి వై ఆర్ ఏం యూత్ ఆధ్వర్యంలో సేకరించిన మొత్తం 1,01,159 ఈరోజు అందజేయబడింది. ఈ కార్యక్రమం ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.కార్యక్రమంలో వై ఆర్ ఏం యూత్ సభ్యులు, స్వచ్ఛందులు మరియు అనేక దాతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, వై ఆర్ ఏం యూత్ యువకులు , గంగిరెడ్డి నానాజీ, గంగిరెడ్డి రోహిత్, గంగిరెడ్డి యేసు, రాజు అగ్గల కుమార్, తోట గణేష్,అనిల్ , శివ గణేష్ సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమం విజయవంతంగా సాగడానికి సహకరించిన ప్రతి వ్యక్తి, సంస్థలకు వై ఆర్ ఏం యూత్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయబడినట్లు వివరించారు.

# శ్రీకృష్ణుడు గుడి ప్రారంభోత్సవంలో



**విమాడుగుల మార్చి 08,మేజర్ న్యూస్:** మండలం లో పోతనపూడి అగ్రహారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణుడు గుడి ప్రారంభోత్సవంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నియోజకవర్గ యాదవ సంఘం ఉపాధ్యక్షులు గోకాడ అప్పలనాయుడు మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి కోన ఈశ్వరరావు ఉపాధ్యక్షులు బాలి బోయిన శ్రీను మండల యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నాగయ్యపేట సర్పంచ్ కర్రి పుష్పకు ఘన సత్కారం



**– జిల్లా టిడిపి కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు**

**దేవరాపల్లి, మార్చి 8, మేజర్ న్యూస్** : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని నాగయ్యపేట సర్పంచ్ కర్రి పుష్పాను ఘనంగా సత్కరించారు. విశాఖపట్నం కేంద్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా నాగయ్యపేట సర్పంచ్ కర్రీ పుష్ప చేసిన సేవలను గుర్తించి నారీమణులంతా ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబ వ్యవస్థ నుంచి దేశ అభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళల సేవలు అమూల్యమన్నారు. మహిళలు శక్తివంతంగా ఎదిగినప్పుడే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని ఆమె పేర్కొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల శక్తి, ప్రతిభ, సాధనలను గుర్తుచేసుకునే ప్రత్యేక సందర్భంగా నిలుస్తుందన్నారు . రాష్ట్రంలోని మహిళలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, బొడ్డేపల్లి లలిత, బోయి రమాదేవి, తోట శ్రీదేవి, వై ఆదిలక్ష్మి, సౌజన్య, అప్పల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు అవగాహన సదస్సులు

**– ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా వేడుకలు.**



**అనకాపల్లి, మార్చి 08,మేజర్ న్యూస్:** రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పర్యవేక్షణలో జిల్లావ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మహిళా సాధికారతను చాటుతూ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో సేవా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించారు.?కైలాసగిరిలోని ఆర్మ్డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయంలో మహిళా పోలీస్ సిబ్బంది సమక్షంలో వేడుకలు జరిగాయి. రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, మన్మధరావు మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపి, వారితో కలిసి కేక్ కట్ చేశారు. విధి నిర్వహణలో మహిళా పోలీసులు చూపుతున్న ప్రతిభను వారు కొనియాడారు. ?అచ్యుతాపురం ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్సై పోషణ గౌరీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక క్రీడలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేయడంతో పాటు, స్టేషన్‌లో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని వారి అంకితభావానికి గుర్తింపుగా ఘనంగా సత్కరించారు.?నర్సీపట్నం రూరల్ సి.ఐ. రేవతమ్మ, సిబ్బంది స్థానిక ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు మహిళా భద్రత, ఆత్మరక్షణ, సోషల్ మీడియా (ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్) వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.?"క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దు. ఒత్తిడి లేదా ఇబ్బందులు ఎదురైనప్పుడు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలి. క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి" అని సి.ఐ రేవతమ్మ విద్యార్థినులకు దిశానిర్దేశం చేశారు. ?మునగపాక ఎస్సై ప్రసాదరావు ఆధ్వర్యంలో స్టేషన్ మహిళా సిబ్బంది, జీవీఎంకే సిబ్బందికి ప్రత్యేక సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిబ్బంది అందరికీ స్టేషన్ ఆవరణలోనే విందు భోజనం ఏర్పాటు చేసి, వారి సేవలను అభినందించారు. ?ఈ కార్యక్రమాలన్నీ జిల్లా పోలీస్ యంత్రాంగం మహిళల పట్ల కలిగి ఉన్న గౌరవాన్ని, వారి భద్రత పట్ల ఉన్న చిత్తశుద్ధిని చాటిచెప్పాయని పలువురు హర్షించారు.

# గ్రంథాలయ అధికారి దమయంతికి ఘనసత్కారం



**నర్సీపట్నం మార్చి 8 మేజర్ న్యూస్:** నర్సీపట్నం, శాఖా గ్రంథాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను గ్రంథాలయధికారిని దమయంతి ఘనంగా నిర్వహించారు. దమయంతి మాట్లాడుతు నిబద్ధత తో మనం పనిచేసినప్పుడు అన్ని రంగాలలో రానించగలుగుతామని అందుకు ఉదాహరణగా ఈ గ్రంథాలయం దాతల సహాయంతో అభివృద్ధి పరిచామని అన్నారు.మహిళా పోలీస్ భవాని మాట్లాడుతు ముందు మనం మన ఇంట్లో ఉండే మహిళలను గౌరవించాలని,చట్టాలను గురించి అవగాహనా కలిగి ఉండాలని అన్నారు. సునీతా(హిందీ ఉపాధ్యాయురాలు )మాట్లాడుతు ప్రతి పురుషుణి వెనుక ఒక స్త్రీ ఉంటుంది, కాని దమయంతి విషయంలో తన వెనుక ఆమె భర్త వున్నారని అందుకే ఈ గ్రంథాలయాన్ని ఇంతలా అభివృద్ధి చేయగలిగారని అన్నారు. డా. అలేఖ్య దివ్య మాట్లాడుతు ఈరోజు వరకు కూడా పేరెంట్స్ యొక్క సలహాలను పాటిస్తూ గృహిణి పాత్ర, తల్లి పాత్ర, డాక్టర్ పాత్ర పోసిస్తూ ముందుకు సాగుతున్నానంటే నా భర్త పాత్రఎంతో ఉందని,మహిళలు అన్ని రంగాలలో విజయాలు సాధిస్తున్నారని అన్నారు. యువతి రాజ్యలక్ష్మి మాట్లాడుతు మహిళలకు ప్రోత్సాహమిస్తే మన దేశం ముందుంటుందని అన్నారు. నేటి బాలికలే రేపటి మహిళలు అని అన్నారు. యువకుడు సత్తిబాబు మాట్లాడుతు ఇంటికి దూరంగా ఉంటూ పరీక్షలకు సిద్ధపడుతునప్పుడు తనే వంట, బట్టలు ఉతుకోవడం,ఇల్లు శుభ్రం చేసుకోవడంలాంటి పనులు చేస్తున్నపుడు తన అమ్మ, అక్క, చెల్లి ఎంత పనిచేస్తున్నారో అర్థం అయిందని అన్నారు.విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు. ప్రభాకర్ మొత్తం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంనకు వచ్చిన అతిధులకు దమయంతి దంపతులు ఘనంగా సన్మానించారు. పాఠకులు, యువతీయువకులు కలిసి దమయంతి దంపతులకుఘనంగా సన్మానించారు.

## మహిళా ఉపాధ్యాయులకు ఘన సత్కారం




**నర్సీపట్నం మార్చి 8 మేజర్ న్యూస్:**పి ఆర్ టి యు ఉమ్మడి విశాఖ జిల్లా జిల్లా కన్వీనర్ డిజినాథ్ ఆధ్వర్యంలో నర్సీపట్నం డివిజన్ పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆర్డిఓ ఆఫీస్ మీటింగ్ హాల్లో నర్సీపట్నం నందు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండల మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎలమంచిలి డివిజన్ జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పి అప్పారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఉప విద్యాశాఖ అధికారి అప్పారావు మాట్లాడుతూ స్త్రీ శక్తి దేశానికే శక్తి అని, స్త్రీ లేకపోతే ఈ సృష్టే లేదని, ఆడది అంటే అబల కాదని- మానసిక దృఢత్వం కలిగిన ధీశాలి" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.వి రమణ , కొయ్యూరు మండల అధ్యక్షులు వేంపాటి తలుపులు , ప్రధాన కార్యదర్శి పంతులు బాబు, నర్సీపట్నం మండల అధ్యక్షులు ఏ.వి నాయుడు , గొలుగొండ మండలం పిఆర్టియు అధ్యక్షులు శ్రీరామ్మూర్తి సెక్రెటరీ రమణమూర్తి తదితర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా చోడపల్లిలో ప్రత్యేక వైద్య శిబిరం



**అచ్చుతాపురం మార్చ్ 8 మేజర్ న్యూస్:**అచ్చుతాపురం మండలం చోడపల్లి గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. మార్చి 8న నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మహిళల ఆరోగ్యానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై వివరంగా చర్చించారు. ముఖ్యంగా నెలసరి సమయంలో మహిళలు పాటించాల్సిన వ్యక్తిగత పరిశు భ్రత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు వంటి విషయాలపై అవగాహన కల్పించారు. అలాగే మహిళల్లో ఎక్కువగా కనిపించే సర్వికల్ క్యాన్సర్ గురించి, ఆ వ్యాధి లక్షణాలు, ముందస్తు పరీక్షల అవసరం మరియు నివారణ చర్యల గురించి వివరించారు. ఇదే సందర్భంలో మహిళలు చదువుకోవడం వల్ల కుటుంబానికి, సమాజానికి కలిగే ప్రయోజనాలను కూడా వివరించారు. మహిళలు విద్యావంతులైతే కుటుంబ ఆరోగ్యం, పిల్లల భవిష్యత్తు మరియు సమాజ అభివృద్ధి మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చోడపల్లి గ్రామ హెచ్ఈవీ భవాని, ఆశా కార్యకర్త సూర్యలక్ష్మి, సి.ఎల్.డబ్ల్యూ భవాని పాల్గొని మహిళలకు అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన మహిళలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వైద్య శిబిరం ద్వారా మహిళలు తమ ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టాలని వైద్య సిబ్బంది సూచించారు.

# వంటగ్యాస్ ధరలు పెంపుపై వినూత్న నిరసన సిపిఎం

**అచ్యుతాపురం, మార్చి 8 మేజర్ న్యూస్:**కేంద్ర ప్రభుత్వం భారీగా వంటగ్యాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ సీపీఎం నాయకులు అచ్యుతాపురంలో ఆదివారం ఖాళీ గ్యాస్ సిలిండర్లతో నిరసన చేపట్టారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని నినాదాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం కన్వీనర్ ఆర్. రాము, సీనియర్ నాయకులు కర్రి అప్పారావు మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా వంటగ్యాస్ ధరలను పెంచడం మహిళలు, సామాన్య ప్రజలపై తీవ్ర భారం మోపడం దుర్మార్గమన్నారు. గృహ వినియోగ గ్యాస్ సిలిండర్పై రూ.60, వాణిజ్య సిలిండర్పై రూ.115 పెంచడం వల్ల సామాన్యులు, మధ్యతరగతి కుటుంబాలు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగిపోయాయని, అయితే కార్మికులు, ఉద్యోగుల వేతనాలు మాత్రం పెరగడం లేదన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలు కుటుంబాలను నడపడం మరింత కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ పరిస్థితుల పేరుతో ప్రజలపై భారం మోపడం సరైంది కాదని, ఇరాన్పై అమెరికా, ఇజ్రాయిల్ చర్యల ప్రభావాన్ని చూపిస్తూ ధరలు పెంచడం ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే




వంటగ్యాస్ ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ధరలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు కె.వి. సూర్యప్రభ, రామసదాశివరావు, సోమునాయుడు, నారాయణమ్మ, లక్ష్మీ, కాసులమ్మ, రాజు పాల్గొన్నారు.

# అనకాపల్లిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 8, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అనకాపల్లి గాంధీనగర్ ఎస్సార్ శంకరన్ మీటింగ్ హాల్లో ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పాల్గొని ప్రసంగించారు. ముందుగా మహిళలు అనుభవాలు తెలుసుకుని మాట్లాడుతూ మహిళలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని మహిళలకు, ఆడబిడ్డలకు, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సృష్టికి మూలం మహిళలే. కష్టానికి, ప్రేమకు, త్యాగానికి ప్రతిరూపం మహిళలు. స్త్రీలను ప్రేమించి, పూజించిన చోట సంపదకు లోటు ఉండదు అని స్త్రీని ఆదిపరాశక్తి అని మహిళలకు ఉంటుందని, దేశంలో అతి పెద్ద ఆర్థిక శాస్త్రవేత్త మహిళ అని, షకల కళామ్మతల్లిగా, ప్రపంచంలో అతిపెద్ద దేశాలు ఉన్న మన దేశం నుంచే మొట్టమొదటి ప్రధానిగా , రాష్ట్రపతిగా, అంతరిక్షం లోకి వెళ్లిన మొదట మహిళగా మన దేశం నుంచి అని, మగవారికి దీటుగా ముందుకు రావాలని తెలియజేశారు. ప్రత్యేకంగా మహిళల కోసం ప్రత్యేక వడ్డీ లేని రుణాలు ఇస్తున్నారని. అంతర్జాతీయ మార్కెట్లో గ్యాస్ ధరలు పెరిగినా, ఆడబిడ్డలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత సిలిండర్ల పంపిణీని నిరంతరాయంగా కొనసాగిస్తున్నారని అన్నారు. అనంతరం కసింకోట అనకాపల్లి మండలం 1782 స్వయం సహాయక సంఘాలు 19602 మంది మహిళలకు గాను బ్యాంకు లింకేజీ ద్వారా సుమారు 182,88 కోట్ల రూపాయలు చెక్కుని మహిళలకు అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా మండల సమాఖ్య అధ్యక్షులకు,మహిళా సీసీ లు సిబ్బందికి,మండల స్థాయి అధికారులకు, గ్రామస్థాయి అధికారులకు వివో ఏళకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానం చేయడం, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర , బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు , బిజెపి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఓరుగంటి నాగమణి , ఎంపీడీవో ఆశాజ్యోతి గారు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హిమబిందు , పి ఎ సి ఎస్ బ్యాంక్ చైర్మన్ బంటు రవి , వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కర్రీ సత్యనారాయణ గారు, తుమ్మపాల ఎంపిటిసి చదరం నాగేశ్వరావు , గంగుపం జగదీష్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**అచ్చుతాపురం మార్చ్ 8 మేజర్ న్యూస్:**అచ్యుతాపురం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లోమహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం పలు ఆటపోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసారు. మహిళా ఎస్ఐఐ పోషన గౌరీ కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుధాకర్, వెంకటరావు, విధ్యార్థినిలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఊబిలో పడి వ్యక్తి మృతి



**అచ్చుతాపురం మార్చ్ 8 మేజర్ న్యూస్:** అచ్చుతాపురం మండలంలో దొప్పర్ల పంచాయతీ సమీపంలో పాముగెడ్డ వద్ద కాలకృత్యాలు చేస్తూ ప్రమాదవశాత్తు కాలుజారి లాలం సత్య రావు (52) ఆదివారం ఊబిలో పడి మృతి చెందాడు. స్థానికుల కథనం.. మరిగరువు దగ్గర రోజు మాదిరిగానే సత్యరావు కాలకృత్యాలకు వెళ్లాడు. పాముగెడ్డలో కాలుజారి ఊబిలో పడిపోయి చనిపోయాడు. ఆయనకు కుమారుడు, ముగ్గురు కుమార్తెలు, భార్య ఉన్నారు. భార్య ఫిర్యాదు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుధాకర్ తెలపారు.

## ఏం కోడూరులో మహిళ దినోత్సవ వేడుకలు



**విమాడుగుల మార్చ్ 8 మేజర్న్యూస్** :మండలం ఏం కోడూరు వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రెసిడెంట్ రావల రామలక్ష్మి , సెక్రటరీ రావల మౌనిక , ట్రెజరర్ మేడిశెట్టి శ్రీ కన్య ఆధ్వర్యంలో శ్రీ మోదకొండమ్మ గుడి ఆవరణలో నిర్వహించారు వాసవి వనిత క్లబ్ సభ్యులందరూ పాల్గొన్న ఈ కార్యక్రమంలోముఖ్య అతిథిగా జోన్ చైర్మన్ పుట్ట మాధవి హాజరై ఉమెన్స్ డే ప్రాముఖ్యత, స్త్రీ ప్రత్యేకత కోసం మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఆటలు పాటలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## పట్టణ పోలీస్ స్టేషన్లో మహిళా పోలీసులకు ఘన సత్కారం



**నర్సీపట్నం మార్చి 8 మేజర్ న్యూస్**: అంతర్జాతీయం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, నర్సీపట్నం పట్టణ పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గఫూర్ . ఎస్సై ఉమామహేశ్వరరావు ఎస్సై రమేష్. ఏఎస్ఐ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మహిళా సిబ్బంది అందరికీ ఘన సత్కారం నిర్వహించి, వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు పోలీసు సిబ్బంది తదితరులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.